జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాపాలన

NEWS IS RIGHT

Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*

https://prajapalana.com/epaper.php








సంపుటి 4 సంచిక 281 | హైదరాబాద్, ఆగష్టు01 ఆదివారం 2021 | 8 పేజీలు | వెల : 5.00


## 50 వేల కోట్లు..

**భారంగా మారిన కాళేశ్వరం**

# నష్టాల్లో డిస్కంలు..!

హైదరాబాద్, జులై 31, ప్రజాపాలన ప్రతినిధి: డిస్కంలు దివాలా తీస్తున్నాయి. ఓవైపు నష్టాలు, మరో వైపు అప్పులతో సతమతమవుతున్నాయి. నార్తర్న్ డిస్కం (ఎన్‌పీడీసీఎల్), సదరన్‌డిస్కం (ఎస్‌పీడీసీఎల్) రెండింటి నష్టాలు కలిపి గత ఏడాది మార్చి నాటికే రూ. 42 వేల కోట్లు దాటి పోయాయి. విద్యుత్ సంస్థలు అధికారికంగా విడుదల చేసిన 201920 వార్షిక రిపోర్టులో ఈ విషయం వెల్లడైంది. ఈ లెక్కల ప్రకారం చూస్తే... డిస్కంల నష్టాలు ప్రస్తుతానికి రూ. 50 వేల కోట్లకు చేరువయ్యాయి. కొత్త రాష్ట్రంలో విద్యుత్ వినియోగం రికార్డు స్థాయిలో పెరిగిందని, నిర్విరామంగా వ్యవసాయానికి ఫ్రీ కరెంట్ అందిస్తున్నట్లు చెప్పుకుంటున్న రాష్ట్ర ప్రభుత్వం డిస్కంలను నట్టేటా ముంచుతోంది. విద్యుత్ పంపిణీ వ్యయంతో పోలిస్తే బిల్లులు, ప్రభుత్వ సబ్సిడీల ద్వారా వచ్చే ఆదాయం తక్కువగా ఉండటమే నష్టాలకు కారణమని డిస్కంలు తమ నివేదికల్లో ప్రస్తావించాయి. డిస్కంలు కొంటున్న విద్యుత్ ఖర్చులు.. బిల్లుల ద్వారా వచ్చే ఆదాయం ఆడికాడికి సరిపోతున్నాయి. తెచ్చిన అప్పులకు కిస్తులు కట్టేందుకు, నిర్వహణ ఖర్చులకు, ఉద్యోగుల జీతాలకు, పెన్షన్లకు నెలనెలా కొత్తగా అప్పులు చేయాల్సి వస్తోంది. 201920 ఏడాదిలో సదరన్ డిస్కం రూ. 4,946 కోట్లు నష్టపోగా, నార్తర్న్ డిస్కం రూ. 1,116 కోట్లు నష్టపోయింది. మొత్తంగా రాష్ట్రం ఏర్పడినప్పటి నుంచి నిరుడు మార్చి వరకు ఎస్‌పీడీసీఎల్ రూ. 29,309 కోట్లు, ఎన్‌పీడీసీఎల్ రూ. 12,983 కోట్ల నష్టాల్లో ఉన్నాయి. ఇరిగేషన్ ప్రాజెక్టులకు పెరిగిన విద్యుత్ వాడకం డిస్కంల పాలిట



శాపంగా మారింది. కాళేశ్వరం ప్రాజెక్టు నుంచి నీళ్ల ఎత్తిపోతలకు మూడేండ్లలో రూ. 2,400 కోట్ల కరెంట్ బిల్లు అయింది. మేడిగడ్డ నుంచి మూడు స్టేజీల్లో ఎల్లంపల్లికి, అక్కడి నుంచి రెండు స్టేజీల్లో మిడ్ మానేరుకు, అక్కడి నుంచి ఐదు స్టేజీల్లో కొండపోచమ్మసాగర్‌కు నీటిని ఎత్తిపోస్తున్నారు. భారీ మోటార్లతో లిఫ్టింగ్‌కు నిరుటి వరకు రూ. 2,090 కోట్లు ఖర్చు కాగా, ఈ వానాకాలంలో ఎత్తిపోసిన నీళ్లకు ఇంకో రూ. 300 కోట్ల వరకు కరెంట్ బిల్లు వచ్చింది. మొత్తంగా రూ. 2,400 కోట్ల కరెంట్ బిల్లుల్లో ఇప్పటి వరకు దాదాపు రూ. 800 కోట్లు చెల్లించిన ఇరిగేషన్ విభాగం (మిగతా 2లో..)

## సింధు పతకం ఆశలు సజీవం




టోక్యో,జులై 31, ప్రజాపాలన ప్రతినిధి:ఒలింపిక్స్‌లో భాగంగా కొద్దిసేపటి క్రితం జరిగిన బ్యాడ్మింటన్ మహిళల సింగిల్స్ సెమీస్‌లో పరాజయం పాలైన భారత షట్లర్ సింధు కాంస్య పతకంపై దృష్టిసారించింది. ప్రపంచ నంబర్ వన్ క్రీడాకారిణి చైనీస్ తైపీ తై జుతో హెూరాహెూరీగా జరిగిన సెమీస్ పోరులో సింధు వరుస సెట్లలో ఓటమి పాలైంది. తొలి సెట్ హెూరాహెూరీగా సాగినప్పటికీ రెండో సెట్‌లో మాత్రం తై జు దూకుడు ముందు నిలవలేకపోయింది. ఫలితంగా 18-21, 12-21తో ఓటమి పాలైంది. సింధు ఓడినప్పటికీ పతకం ఆశలు సజీవంగా ఉన్నాయి. చైనాకే చెందిన హి బింగ్జియావోతో ఆదివారం సాయంత్రం ఐదు గంటలకు కాంస్యం కోసం పోరు జరగనుంది. ఈ మ్యాచ్‌లో గెలిస్తే సింధు ఒలింపిక్స్‌లో మరో పతకాన్ని ముద్దాడినట్టే.



### బండి సంజయ్ పాదయాత్ర వాయిదా?

హైదరాబాద్: బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ పాదయాత్ర వాయుదా పడే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. ఆగస్టు 9 నుంచి పాదయాత్ర చేయబోతున్నట్లు ఆయన ఇప్పటికే ప్రకటించారు. పార్లమెంట్ సమావేశాలకు (మిగతా 2లో..)

## స్థానికులకు ఎక్కువ ఉద్యోగాలివ్వాలి: కేటీఆర్



కొత్తూర్/నందిగామ: తెలంగాణలో పరిశ్రమల ఏర్పాటుకు ముఖ్యమంత్రి కేసీఆర్ విప్లవాత్మక మార్పులు తెచ్చి, సమర్థ నాయకత్వం, సుస్థిర పాలన అందిస్తున్నారని మంత్రి కేటీఆర్ అన్నారు. ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు టీఎస్ ఐపాస్ ద్వారా 15 రోజుల్లో అనుమతులు ఇస్తున్నామన్నారు. రంగారెడ్డి జిల్లా నందిగామ మండలం మేకగూడ శివారులో రూ.500 కోట్లతో అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన పోకర్ణ ఇంజనీర్డ్ స్టోన్ లిమిటెడ్ (క్వాంట్రా క్వార్జ్) నిర్మించిన పరిశ్రమను శనివారం కేటీఆర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అంతర్జాతీయ ప్రమాణాలతో పోకర్ణ సంస్థ పరిశ్రమను ఏర్పాటు చేయడం రాష్ట్రానికి గర్వకారణమన్నారు. ఈ ప్రాంతంలో ఓ టెక్స్‌టైల్ పరిశ్రమను కూడా ఏర్పాటు చేసి ఉపాధి కల్పించాలని పరిశ్రమ సీఎండీ గౌతమ్ చంద్‌జైన్‌ను మంత్రి కోరారు. స్థానికులకు అధిక శాతం ఉద్యోగాలు కల్పించాలని ఆయన సూచించారు. పరిశ్రమ సీఎండీ గౌతమ్‌చంద్‌జైన్ మాట్లాడుతూ.. రూ.500 కోట్లతో అంతర్జాతీయ ప్రమాణాలతో పరిశ్రమను ఏర్పాటు చేశామని, ప్రత్యక్షంగా 500 మందికి, పరోక్షంగా 3వేల మందికి ఉపాధి లభించనుందని చెప్పారు. పరిశ్రమను ప్రారంభించేందుకు వస్తున్న మంత్రి కేటీఆర్ కాన్వాయ్‌ని షాద్‌నగర్ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ నాయకులు మేకగూడ సమీపంలో అడ్డుకున్నారు. ఉద్యోగాలు, ఉద్యోగ భృతి కల్పించాలని నినాదాలు చేశారు.

## 133 కోట్లు బూడిదపాలు

న్యూఢిల్లీ : పార్లమెంట్ సమావేశాల ప్రారంభం ప్రారంభమే వాయిదాలతో ప్రారంభమైంది. పెగాసస్ వ్యవహారంపై ప్రభుత్వం చర్చించాల్సిందేనంటూ తొమ్మిది రోజులుగా ప్రతిపక్షాలు ఉభయ సభలనూ స్తంభింపజేస్తున్నాయి. అలాగే 50 పని గంటల్లో 40 పనిగంటలను సభ కోల్పోయిందని అధికారికంగా ప్రకటించారు కూడా. పార్లమెంట్ సమావేశాలకు జరిగిన అవాంతరాల వల్ల 133 కోట్ల రూపాయల ప్రజాధనం వృథా అయినట్లు ప్రభుత్వ వర్గాలు తెలిపాయి. "లెక్క ప్రకారం 107 గంటల పాటు కార్యకలాపాలు జరగాలి. కానీ కేవలం 18 గంటలు మాత్రమే సభా కార్యకలాపాలు సజావుగా సాగాయి. అంటే సుమారు 89 గంటల పార్లమెంట్ సమయం వృథా అయిపోయింది. దీనివల్ల 133 కోట్ల రూపాయలు బూడిదలో పోసిన పన్నీరయ్యాయి" అని ప్రభుత్వ వర్గాలు అంటున్నాయి.

## మోదీకి సొంత కుటుంబంలో చుక్కెదురు

న్యూఢిల్లీ: ప్రధాని మోదీకి సొంత కుటుంబంలో చుక్కెదురు అయింది. మోదీకి వ్యతిరేకంగా ఆయన సోదరుడు ఉద్యమం చేస్తున్నారు. జీఎస్టీ కట్టొద్దంటూ ప్రహ్లాద్ మోదీ పిలుపునిచ్చారు. రాణే వ్యాపారుల సదస్సులో ప్రహ్లాద్ సంచలన వ్యాఖ్యలు చేశారు. 'మోదీ కావొచ్చు.. మరొకరు కావొచ్చు... వారు మీ సమస్యలను వినాలి' అని ప్రహ్లాద్ మోదీ వ్యాఖ్యానించారు. జీఎస్టీ చెల్లించబోమంటూ తొలుత మహారాష్ట్ర ప్రభుత్వానికి లేఖ రాయండని సూచించారు. మనం ప్రజా స్వామ్యంలో ఉన్నామని.. మనమేమీ బానిసలం కాదని నరేంద్రమోదీ సోదరుడు ప్రహ్లాద్ మోదీ వ్యాఖ్యానించారు.

## సాగుభూమి రిజిస్ట్రేషన్లలో ధరణి రికార్డు

హైదరాబాద్, జూలై 31 : ధరణి పోర్టల్ కొత్త రికార్డులు సృష్టిస్తున్నది. పోర్టల్ ప్రారంభించిన తర్వాత మొట్టమొదటిసారి లక్ష రిజిస్ట్రేషన్ల మార్క్‌ను అధిగమించింది. జూలైలో వ్యవసాయ భూముల రిజిస్ట్రేషన్లు లక్షకుపైగా జరిగాయి. స్లాట్ బుకింగ్స్‌లోనూ జూలై టాప్‌లో నిలిచింది. వ్యవసాయ భూముల రిజిస్ట్రేషన్ %ు% మ్యుటేషన్, భాగ పంపకం (పార్టిషన్), వారసత్వం (సక్సెషన్) కలిపి 1.08 లక్షల లావాదేవీలు నమోదయ్యాయి. నవంబర్ 2న ధరణి ప్రారంభమైనప్పటి నుంచి ఇప్పటివరకు ఇదే అత్యధికం. పెండింగ్ మ్యుటేషన్లు (11,295), నాలా కన్వర్షన్లు (3,344) అదనం. మొత్తంగా జూలైలో 1.22 లక్షల లావాదేవీలు జరిగాయి. రిజిస్ట్రేషన్, సక్సెషన్, పార్టిషన్‌కు 1.20 లక్షల స్లాట్లు బుక్ అయ్యాయి. ఒక నెలలో రిజిస్ట్రేషన్ల కోసం జరిగిన స్లాట్‌బుకింగ్స్‌లో ఇదే రికార్డు. పెండింగ్ మ్యుటేషన్లు, నాలా కలిపితే జూలైలో 1.35 లక్షలకు పైగా స్లాట్లు బుక్ అయ్యాయి. ధరణి వచ్చిన తర్వాత భూమి హక్కుల మార్పిడి అత్యంత సులభంగా, వేగంగా జరుగుతుండటంతో రికార్డు స్థాయిలో లావాదేవీలు నమోదవుతున్నాయని అధికారులు తెలిపారు.


**పూలే - అంబేడ్కర్ రాజ్యాధికార సమితి (PARS)**

అంబేడ్కర్ రాజనీతి మూవ్‌మెంట్ (ARM)

(A Unit of JAC Regn. No. 1047 of 2016)

Central Office: # 6-2-29/3/12, 3rd Floor, Doublat Plaza, Lakdi-Ka-Pool, Hyderabad - 500 004

https://ambedkarrajaneethi.com E-mail : ambedkarrajaneethimovement@gmail.com

**ఆత్మ గౌరవ పరిరక్షణే మన లక్ష్యం - రండి కదలిరండి**

బహుజన మిత్రులారా !
జై భీమ్

భారత దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 74 సంవత్సరాలు అయినప్పటికీ 85% బహుజనుల సమస్యలు సమస్యలుగానే ఉంటున్నాయి.

అత్యధిక జనాభా కలిగి ఉన్న బహుజనులు కూడా, బహుజన సమస్యలను మెమోరాండం ద్వారానే ప్రభుత్వాలను అడుక్కుంటునారు. సమస్యలు అర్థం కాని అల్పసంఖ్యాక ఆధిపత్యకులాలు ఈ దేశాన్ని ఏలుతున్నారు. మన దేశాభివృద్ధి జరగాలంటే సమస్యలకు పరిష్కారం తెలిసిన బహుజనులు, పూలే పోరాట పటిమతో బాబాసాహెబ్ డా॥ అంబేడ్కర్‌గారు రాజ్యంగం ద్వారా కల్పించిన హక్కులతో ఒకరి సమస్యను ఒకరు సమర్థించు కుంటూ చేయి చేయి కలిపి ముందుకు సాధిద్దాం. బహుజన కులాల మధ్య అంతరాలను తొలిగించి సభ్యత్వాలను పెంపొందిస్తూ బహుజనుల ఆత్మ గౌరవాన్ని కాపాడుకొందాం.

సమ సమాజ స్థాపనకు ఈ సామాజిక ఉద్యమంలో లక్షలాది మంది మెంబర్స్‌గా చేరడం వల్ల మన సమస్యలను మనమే పరిష్కరించుకోవడమే కాకుండా బహుజన రాజ్యాధికారం వైపు నడిపించగలము.

**ప్రధాన ఆశయాలు**

**సమసమాజ స్థాపనకు పూలే అంబేడ్కర్ రాజ్యాధికార సమితి (PARS) అశయాల పట్ల అవగహన కల్పించడానికి రండి కదలి రండి.**

1. బహుజన సమస్యలను సంవత్సరాల తరబడి పరిష్కారం కాకుండా పేద వాడిని ఇంకా పేదవాడుగా.... గుడిసెలను ఇంకా పూరిగుడిసెలుగా... మురికి వాడలను ఇంకా మురికి కుపాలుగా చేస్తూ.. అల్ప సంఖ్యాక ఆధిపత్య కులాలు పరిపాలిస్తున్నారు. అందువల్ల దేశాభివృద్ధి కావాలంటే సమస్యలను పరిష్కరించే సత్తా ఉన్న అత్యధిక జనాభా కలిగిన బీసీలను ముఖ్యమంత్రిగా ఎన్నుకోవాలనేది ప్రతిపాదన.
2. మహిళలను అబలలుగా ఈ సమాజం చిత్రీకరిస్తుంది. కాబట్టి అబల కాదు సబల అని నిరూపించడానికి అన్ని రంగాల్లో మహిళలకు 50% రిజర్వేషన్లు కల్పించాలని ప్రతిపాదిస్తుంది.
3. ఏ కులం సమస్యలు ఆ కులం వారికే తెలుస్తాయి. కానీ 40 లక్షల జనాభా ఉన్న కులాలు ఇంకా అసెంబ్లీ మెట్లు ఎక్కలేదు. కాబట్టి 5 లక్షల జనాభా ఉన్న ప్రతి కులం నుండి నాయకులను అసెంబ్లీకి ఎమ్మెల్యేలుగా పంపాలని ప్రతిపాదన.
4. రిజర్వేషన్ల వల్ల రాష్ట్రం నాశనం అవుతుందని కొంతమంది అల్ప సంఖ్యాకులయిన పాలక కులాల వారు బాధపడుతున్నారు. అందువల్ల భారత రత్న బాబా సాహెబ్ డా॥ బి.ఆర్. అంబేడ్కర్ గారు భారత రాజ్యంగ పీఠికలో ప్రతిపాదించిన సమానత్వ సిద్ధాంతం ప్రకారం రిజర్వేషన్లను జనాభా ప్రాతిపదికన అన్ని రంగాల్లో అవకాశాలు కల్పిస్తూ మీరెంతో మీకంత (మీ జనాభా ఎంతో మీకంత రిజర్వేషన్) అని ప్రతిపాదిస్తుంది.
5. డా॥ బి.ఆర్. అంబేడ్కర్ గారు ప్రతిపాదించిన విధంగా ముస్లీం, క్రిస్టియన్, ఎస్సీ, ఎస్టీ, బుద్ధిస్టులకు సేపరేట్ ఎలక్టోరేట్ (ప్రత్యేక నియోజక వర్గాలు) అవసరమని ప్రతిపాదిస్తుంది.
6. సమతా కులం : కులాంతర వివాహం చేసుకున్న వారి యొక్క పిల్లలకు సమతా కులంగా నామకరణం చేస్తే ప్రభుత్వం అంగీకరించాలి. ఆ నవ తరానికి ఆర్థిక, రాజకీయ, ఉద్యోగ, విద్యా రంగాలలో ప్రాముఖ్యత ఇవ్వాలి మరియు వారి తల్లిదండ్రులకు ప్రాముఖ్యతతో కూడిన రక్షణ కల్పించాలి. తద్వారా 150 సంవత్సాలలో అంబేడ్కర్ కోరుకున్న కుల రహిత సమాజాన్ని చూడవచ్చు.

ఈ ప్రతిపాదనలలో ఏ ఒక్క ప్రతిపాదనను అంగీకరించినా... వారు ప్రతి ఒక్కరూ వారి వారి కుటుంబ సభ్యులతో సహా www.ambedkarrajaneethi.com వెబ్సైట్ ద్వారా సభ్యులుగా చేరి ఆశయ సాధనకు మద్దతు తెలిపి, బహుజన ఆత్మగౌరవాన్ని పరిరక్షించు కునేందుకు రండి.. కదలి రండి...

**కమిటీల నిర్మాణం**

రెండు తెలుగు రాష్ట్రాలలో రాష్ట్ర, జోనల్, పార్లమెంట్, అసెంబ్లీ, మండల స్థాయిలలో కమిటీల నిర్మాణం జరుగుతుంది.
ప్రతి కమిటీలో కనీసం 21 మంది లేదా అంతకంటే ఎక్కువమంది సభ్యులుగా ఉంటారు.
అదేవిధంగా ప్రతి కమిటీలో కనీసం 7 కులాలనుండి లేదా అంతకంటే ఎక్కువ కులాల నుండి ప్రాతినిధ్యం కలిగివుంటుంది

Page No. 2

ఆశయాలు

**ఆత్మ గౌరవ పరిరక్షణే మన లక్ష్యం - రండి కదలిరండి**

1. చట్టపరమైన రిజర్వేషన్స్ అమలుకు నోడల్ మానిటరింగ్ వ్యవస్థను ఏర్పాటు చేయుట.
2. ప్రైవేట్ రంగంలో నడిచే అన్ని సంస్థలలో రిజర్వేషన్ చట్టాన్ని అమలు చేయుట. వాటి వివరాలను సంస్థ నోటీస్ బోర్డులలో పెట్టి సమాచార హక్కు చట్టం (RTI ACT) పరిధిలో ఉంచుట.
3. నిరుద్యోగ నిర్మూలన కొరకు 7వ తరగతి నుండి పిజి చేసిన ప్రతి నిరుద్యోగులకు వారికి ఇష్టమైన ఉద్యోగ, వ్యాపార రంగాలలో స్టైఫండ్‌తో కూడిన శిక్షణ అవకాశాలను కల్పించుట.
4. అన్ని ప్రభుత్వ పాఠశాలలను, రెసిడెన్షియల్ స్కూల్స్‌గా మార్చి, అందరికి ఉచిత నిర్బంద విద్యను అందించుట.
5. రైతు పండించిన పంటకు గిట్టుబాటు ధరను ముందుగానే ప్రకటిస్తూ, విపత్కర పరిస్థితుల్లో కౌలు రైతు /రైతుకు నష్టపరిహారం చెల్లించుట.
6. భూమి లేని రైతులందరికి నాలుగు ఎకరాల భూమి ఇచ్చుట
7 భారతదేశ ఆర్థిక అభివృద్ధిలో ప్రతిపౌరుడిని భాగస్వామిగా చేస్తూ దేశం వదిలి పారిపోని బహుజనులకు వారి వ్యాపార వ్యవసాయ రంగాలకు గాను రూ. 2,00,000/- (అక్షరాలా రెండు లక్షల రూపాయలను) హామి లేని ఋణాన్ని కేవలం ఆధార్ కార్డు ఆధారంగానే ఇచ్చి,
8. రాష్ట్ర ముఖ్యమంత్రి నుండి చిరు ఉద్యోగి వరకు అందరూ విధిగా ప్రభుత్వా ఆసుపత్రిలోనే చికిత్స చేయించుకొనుట.
9. ప్రతి పూరిగుడిసెను విశాలమైన వీదులలో ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా పక్కా గృహాలను నిర్మించుట.
10. అన్ని సమస్యలకు మూలకారణం అయిన "మద్యపానాన్ని" పూర్తిగా నిషేదించుట.
11. మతం మారినా కులం మరాదు కాబట్టి రాజ్యాంగం కల్పించిన మత స్వేచ్ఛను ఎస్సీలకు వర్తింపచేయుట.
12. కార్మికులకు, కర్షకులకు, వలస కూలీలకు, వ్యవసాయ కూలీలకు, రూ. 50,00,000/- విధిగా జీవిత భీమాను కల్పించుట.
13. కుటీర పరిశ్రమలను పెట్టాలనే ఆసక్తివున్నవారికి మౌళిక వసతులు కల్పించి, వాటిని అద్దెకిచ్చి వారి ఉత్పత్తులకు మార్కెటింగ్ సదుపాయం కల్పించుట.
14. భూమిలేని ముస్లింలకు, కిష్టియన్‌లకు మరియు హిందువులకు ఆయా సంస్థల ఆధీనంలో గల భూములను పంచుట.
15. దేవాదాయ భూములను, భూమిలేని పేద రైతులకు కౌలుకు ఇచ్చుట.
16. రాష్ట్ర పోలీస్ వ్యవస్థను ఒక ప్రత్యేక సంస్థగా రూపొందించుట.
17. ప్రజల సమస్యలను ప్రభుత్వ దృష్టికి తెచ్చి నమోదైన ప్రతి ఒక ప్రింట్ & ఎలక్ట్రానిక్ మీడియా కు చిన్నా పెద్ద తారతమ్యం లేకుండా ప్రపోర్షనేట్‌గా ప్రభుత్వ అడ్వర్టైజ్‌మెంట్స్‌ను ఇచ్చి ప్రోత్సాహించుట.
18. రాజకీయ, వ్యాపార, ఉద్యోగ రంగాలలో లంచం ఇచ్చే అవినీతి పరులను పాము కంటే విషపూరితమైన వ్యక్తిగా భావించుట.
19. ఎన్నికల్లో డబ్బులు వంచే వ్యక్తులను, ఆయా కుటుంబాలను ఎన్నికల్లో పోటి చేయకుండా, పోటీకి అనర్హులుగా ప్రకటించుట. రాజకీయ పార్టీల రిజిస్ట్రేషన్ రద్దు చేయుట.

**అసక్తి ఉన్నవారు సంప్రదించగలరు**

Central Working Committee Members :

జె.బి. రాజు బహుజన IIS-vrs, డా॥ గూడూరు సీతామహాలక్ష్మి, ఆరెపల్లి రాజేందర్, డా॥ పి. పరమ శివన్, Sn. ప్రొ॥ ఆర్. శ్యామ్ సుందర్, నేరేళ్ళ కోటేశ్వరరావు

Sn. ప్రొ॥ డా॥ ఎన్. వెంకటేశ్వర్లు, డా॥ పెద్దపల్లి అప్పారావు, నిశాంత్ బహుజన, ఆల్‌మెన్ రాజు, గుంజి నరసింహా రావు, ఉప్పు సత్యనారాయణ

యం. పద్మ శర్మ, దూలపల్లి వాణి, జి. గంగయ్య, దాసరి జాన్, నాగుల శ్రీనివాస్ యాదవ్, డి. దేవాదాస్

కొలా జనార్ధన్, నమ్మి అప్పారావు, అమిరిశెట్టి శ్రీధర్, అయినవిల్లి వివిఎస్ నారాయణ, పుట్టపల్లి కటిర్ మేరీ హెల్డెన్, డా॥ పెద్దపల్లి అప్పారావు, డి. గోవర్ధన్

నేషనల్ కన్వీనర్: Sn డా॥ కె. శివ భాగ్యారావు బహుజన IRS-vrs
Former Deputy Commissioner of Income Tax

జై భీమ్... జై పూలే... జై భారత్

RSVP : 9640134556

# శ్రీవెంకటేశ్వర స్వామి ఆలయంలో నేలమాళిగలు, రథశాల ను ప్రారంభించిన మంత్రి సబితా ఇంద్రారెడ్డి

బాలాపూర్: జులై 31, ప్రజాపాలన ప్రతినిధి: ఉత్తర ముఖద్వార ఉ ండే శ్రీ శ్రీ వెంకటేశ్వర ఆలయంలో శ్రద్ధతో భక్తితో అడుగుపెట్టడంతోనే సర్వపాపాలు పట్టాపంచాలవుతాయనేది ఇక్కడున్న భక్తులకు నమ్మకమని పలువురు ఆలయం ధర్మ కర్తలు పేర్కొన్నారు. మీర్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని జిల్లెలగూడ 41 వ డివిజన్ కార్పొరేటర్ బొక్క రాజేందర్రెడ్డి, ఆలయ కమిటీ ధర్మకర్తల ఆధ్వర్యంలో శ్రీ శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేకమైన జీర్ణోద్ధరణ చేయబడిన నేలమాళిగలు, నూతనంగా నిర్మించిన దశావతారములు, అదేవిధంగా ఆలయ రథశాల ప్రారంభోత్సవానికి ఆలయ ధర్మకర్తల తో పాటు కార్పొరేషన్ మేయర్, డిప్యూటీ మేయర్, ప్రజా ప్రతినిధులు తో పాటు కలిసి ముఖ్యఅతిథిగా రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు జరిపించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ..... క్రీస్తు పూర్వము సుమారు ఐదు వందల సంవత్సరాలలో ప్రపంచంలోనే ఎక్కడా లేని విధంగా జిల్లెలగూడ లో మత్స్యవతార కళ్యాణ శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయం ఉ ండడం చాలా శ్రేష్టమైనది అని అన్నారు. ఉత్తర ముఖంగా స్వయంగా భూగా మత్స్యవతారంలో దర్శన మిచ్చే ఏకైక దేవాలయం ఒక జిల్లెలగూడ లో ఉందన్నారు. ఆలయ కమిటీ ధర్మకర్తలు మాట్లాడుతూ..... ఈ ఆలయంలో ఎల్లప్పుడూ ఉత్తర ద్వారం గుండానే స్వామి వారిని దర్శించుకోవడం ప్రత్యేకత, గర్భగుడి లో స్వామి వారి చుట్టూ మత్స్యాలు, సూర్యచంద్రులు, నక్షత్రాలు, నాగబంధం ఉన్నందున స్వామివారు సర్వ సృష్టికి మూలకర్త అని ఇక్కడికి వచ్చే భక్తులకు నమ్మకం ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేషన్ మేయర్ దుర్గా దీప్ లాల్ చౌహాన్, డిప్యూటీ మేయర్ తీగల విక్రమ్ రెడ్డి, టిఆర్ఎస్ అధ్యక్షురాలు సిద్దాల లావణ్య బీరప్ప, ఫ్లోర్ లీడర్ భూపాల్ రెడ్డి, టిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కామేశ్వరి రెడ్డి, కార్పొరేషన్ కార్పొరేటర్లు, ఏనుగుల అనిల్ కుమార్ యాదవ్, సిద్ధల బీరప్ప, నవీన్ కుమార్, అక్కి మాధవి ఈశ్వర్ గౌడ్, ఇంద్రావత్ రవి నాయక్, గజ్జల రామ్ చందర్, జిల్లాలే అరుణ ప్రభాకర్ రెడ్డి, రేఖ లక్ష్మణ్, మాధురి సురేఖ రమేష్, ఇతర కార్పొరేటర్లు, కో ఆప్షన్ సభ్యులు పల్లె జంగయ్య, టిఆర్ఎస్ కార్యకర్తలు, కార్పొరేషన్ అధికారులు ఆరో ఒ, మేనేజర్, ఆలయ కమిటీ ధర్మ కర్తలు, మీర్పేట్ ఇన్స్పెక్టర్ మహేందర్ రెడ్డి, పోలీస్ సిబ్బంది, కాలనీవాసులు, తదితరులు పాల్గొన్నారు.



జిల్లెలగూడశ్రీ మత్స్య వేంకటేశ్వర స్వామి గుడిలో అభివృద్ధి పనులు ప్రారంభోత్సవం

## లింగన్న కు విప్లవ జోహార్లు: కామ్రేడ్ నాయిని రాజు




భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, కొత్తగూడెం ,జులై 31 ,ప్రజా పాలన ,ప్రతినిధి రోళ్ల గడ్డ దగ్గర పోలీసుల బూటకపు ఎన్కౌంటర్ లో హత్య గావించబడ్డ సిపిఐ(ఎం-ఎల్ )న్యూడెమోక్రసీ రాష్ట్రనాయకు లుకా// పూనెం లింగన్న మూడవ వర్ధంతి ని ఇల్లందు మండల0లోని కొమరారంగ్రామా0లో నిర్వహించారు. ఈ సంద.సి.పి.ఐ ఎం.ఎల్ న్యూడెమోక్రసీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నాయకులు కామ్రేడ్ నాయిని రాజు మాట్లాడుతూ గుండాల మన్యంలో పుట్టిన ఆదివాసీ ముద్దుబిడ్డ, అజ్ఞాత సారధి కామ్రేడ్ పూనెం లింగన్న ఆదివాసీల హక్కులకోసం భూమి, భుక్తి, విముక్తి కై పోరాడాడని,అభివృద్ధి పేరిట అడవిని, ఆదివాసీ హక్కులను దోచుకొనుటకు ప్రయత్నం చేస్తున్న బడా కార్పొరేట్ కంపెనీలకు వ్యతిరేకంగా ఉద్యమించాడని అందుకే రాజ్యం హత్య చేసిందని అన్నారు.లింగన్న ఆశయ సాధనలో పయనించడమే ఆయనకు నిజమైన నివాలని,లింగన్న ఆశయసాధనకు ప్రతిఒక్కరు ప్రతినబూనాలని పిలుపునిచ్చారు.ముందుగా లింగన్న చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ (ఎం-ఎల్) న్యూడెమక్రసి డివిజన్ నాయకులు, కొమరారం ఎం పి టి సి అజ్మీర,బిచ్చ, ప్రసాద్, శాంతారావు తదితరులు పాల్గొన్నారు.

## చెరువు మాదారం గ్రామాన్ని సందర్శించిన వైద్యాధికారి



పాలేరు జూలై 31 (ప్రజాపాలన ప్రతినిధి) :శనివారం మండల పరిధిలోని చెరువు మాదారం గ్రామంలో కరోనా పాజిటివ్ కేసులు ఎక్కువగా ఉన్న కారణంగా శనివారం అధికారులు గ్రామాన్ని సందర్శించటం జరిగింది.ఈ సందర్భంగా డి ఐ ఓ రాజేష్ తో ఎంపీడీవో.యం.చంద్రశేఖర్, వైద్యాధికారి డాక్టర్ రాజేష్, ఎస్సై అశోక్ రెడ్డి,ట్రైనీ ఎస్సై కుశక్ కుమార్, పాటు గ్రామ సర్పంచ్ ఈవూరి సుజాత కరోనా పాజిటివ్ వచ్చిన కుటుంబాలను కలిసి మనోధైర్యాన్ని కల్పించారు.ఈ సందర్భంగా డి ఐ ఓ రాజేష్ మాట్లాడుతూ కరోన మహమ్మారిని పారద్రోలాలంటే ప్రతి ఒక్కరూ మాస్కు ధరించి,శానిటైజర్ ఉపయోగిస్తూ భౌతిక దూరాన్ని పాటించాలని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ప్రజలకు సూచించారు.కరోనా వచ్చిన ప్రతి ఒక్కరూ భయపడాల్సిన అవసరం లేదని, రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న మందులను వైద్యాధికారుల సలహా మేరకు ఉ పయోగించుకుంటూ, పౌష్టిక ఆహారాన్ని తీసుకుంటూ కరోనా మహమ్మారిని పారద్రోలాలని ప్రజలకు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఈవూరి సుజాత, పాలకవర్గ సభ్యులు, గ్రామ సెక్రెటరీ మహేష్,ఏఎన్ఎం, ఆశా కార్యకర్తలుగ్రామ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బృహత్ పలేపకృతి వనం లో మొక్కలు నాటిన ఎంపిపి కృపేష్



ఇబ్రహీంపట్నం తేదీ జులై 31 ప్రజాపాలన ప్రతినిధి :ఇబ్రహీంపట్నం మండలం నకు కేటాయించిన పది ఎకరాల భూమిలో సర్వే నెంబర్ 103 బృహత్ పల్లె ప్రకృతి వనం దండుమైలారం గ్రామ పరిధిలో . ఈ కారిక్రమనికి ఎంపీపీ. కృపేస్. జడ్పిటిసి బుపతిగాలమైపాల్, ఎంపీడీవో హెచ్ . మహేష్ బాబు, సర్పంచులు, రావణమోని మల్లేశ్వరి.జంగయ్య. సర్పంచి ల ఫోరం జిల్లాఅధ్యక్షులు రామ్ రెడ్డి, ఎంపీటీసీ సభ్యులు పిట్టల అనుసూయ, అరుణ, పిఎసిఎస్ చైర్మన్ వెంకట్ రెడ్డి, ఏ పీ ఓ లలిత, ఎం పీ ఓ సురేష్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శి శ్రీధర్ రెడ్డి, టి ఏ లు శ్రీనివాస్, విగ్నిక. మరియు వార్డు సభ్యులు, కో ఆప్షన్ నెంబర్ లు, గ్రామ పంచాయతీ సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొని బృహత్ పల్లె ప్రకృతి వనం లో భూమి పూజ చేసి, చెట్లు నాటడం జరిగినది.

## జాతీయ లఘు చిత్రాల పోటీకి ఆహ్వానం

మంచిర్యాల బ్యూరో,జూలై 31, ప్రజాపాలన.స్వచ్ఛ భారత్ మిషన్ (గ్రామీణ) (ఎన్.బి.ఎమ్. జి.) రెండవ దశ కింద స్వచ్ఛత ఫిల్మో కా అమృత్ మహెూత్సవ్ అనే జాతీయ లఘు చిత్రాల పోటీని త్రాగునీరు, పారిశుద్ధ్య శాఖ నిర్వహించడం జరుగుతుందని జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి బి.శేషాద్రి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. గ్రామాలలో తడి చెత్త, ప్లాస్టిక్ వ్యర్థాలు, ద్రవ వ్యర్థాల నిర్వహణ, ప్రవర్తనలో మార్పు అంశాలపై 1 నిమిషం నుండి 5 నిమిషాల లోపు నిడివి గల లఘుచిత్రం చేయవలసి ఉంటుందని, గ్రామపంచాయతీ పరిధిలోని గ్రామస్తులు, పంచాయతీ సిబ్బంది, మహిళా సంఘాలు, స్వచ్ఛంద సంస్థలు పోటీలో పాల్గొనవచ్చని తెలిపారు. లఘు చిత్రం షూటింగ్ గ్రామీణ ప్రాంతంలోని తీయవలసి ఉంటుందని, వీడియో లో వాయిస్ ఓవర్ / డైలాగ్స్ / మ్యూజిక్ / సాంగ్ చాలా స్పష్టంగా ఉండాలని, తెలుగు, ఆంగ్లము, హిందీ భాషలలో తీయవచ్చని తెలిపారు. పోటీలలో గెలిచిన వారికి మొదటి బహుమతి 1 లక్ష అరవై వేల రూపాయలు, మొదటి రన్నర్-అప్ బహుమతి 60 వేల రూపాయలు, రెండవ రన్నర్-అప్ బహుమతి 30 వేల రూపాయలు ఇవ్వడం జరుగుతుందని, లఘు చిత్రంను ఆగస్టు 15వ తేదీలోగా అందజేయాలని, ఆసక్తి కలవారు వివరాల కోసం జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ కార్యాలయం లోని స్వచ్ఛ భారత్ మిషన్ విభాగంలో సమన్వయకర్త సంప్రదించవచ్చని, ఇతర వివరాలకు ఐ. ఈ.సి. కోఆర్డినేటర్ 9676501870లో సంప్రదించవచ్చని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

## అంగన్వాడిల సెక్టార్ సమావేశంను సందర్శించిన ఐసీడీఎస్ ప్రాజెక్టు అధికారినర్సింగ రాణి



కొడిమ్యాల, జులై 31 (ప్రజాపాలన ప్రతినిధి):జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలం పూడూర్ సెక్టార్ పరిది నమిలి కొండ గ్రామ 1వ అంగన్వాడికేంద్రంలో అంగన్వాడి సూపర్వైజర్ శ్రీలత ఆధ్వర్యంలో హరితహారం కార్యక్రమంలో బాగంగా మొక్కలు నాటారు. మల్యాల ప్రాజెక్ట్ అధికారి నర్సిగారాణి మాట్లాడుతు ప్రభుత్వ ఆదేశాలమేరకు ఐసీడీఎస్ పరిధిలోని ప్రతి సెక్టార్లలో ప్రతినెల సమావేశం ఏర్పాటుచేసి ఆహారం పంపిణి పోషణ మరియు పరిశభ్రత మొదలగు అంశాలపై చర్చించడం జరుగుతుందని అందులో బాగంగా సెక్టారును సందర్శించి మొక్కలునాటడం జరిగిందన్నారు, హరిత హారంలోబాగంగా మొక్కలు నాటిన ఐసీడీఎస్ అధికారులను, అయా గ్రామాల్లో సేవలందిస్తున్న అంగన్వాడి టీచర్లను గ్రామ సర్పంచ్ మల్యాల అనిత నరేష్ అభినందించారు.ఈ కార్యక్రమంలో ప్రాజెక్ట్ అధికారి నర్సిగరాణి మండల సూపర్ వైజర్ శ్రీలత, పూడూర్ సెక్టార్ అధ్యక్షురాలు కట్నేపెల్లి సురేఖ స్థానిక అగన్వాడి టీచర్ అరుంధతి,ఆయా గ్రామాల అంగన్వాడీ టీచర్లు పాల్గోన్నారు.

## తహసిల్దార్ ఆదేశాల మేరకు ఇసుక వేలం పాట



ఇబ్రహీంపట్నం, జూలై 31(ప్రజా పాలన ప్రతినిధి): మండలం కోమటి కొండాపూర్ గ్రామంలో అక్రమంగా నిల్వ ఉంచిన మూడు ఇసుక డంపులను వేలం వేయడం జరిగినది. మొత్తం 27 ట్రిప్పులు ఇట్టి వేలం పాటలో అబ్బాడి సంతోష్ రెడ్డి,గన్న భారత్ భూషణ్ రెడ్డి ,వంగ రవీందర్ లు పాటపాడి మొత్తం 35,730 రూపాయలకు వేలంలో పొందినారు. ఈ కార్యక్రమంలో ఆర్.ఐ లు భూమేశ్వర్ కాంతయ్య వీఆర్వోలు శ్రీనివాస్, శ్రీనివాస్ స్థానిక సర్పంచ్ పాల్గొన్నారు.

## దళితబంధును ప్రతి నియోజకవర్గంలో అమలు చేయాలి



జగిత్యాల, జులై 31 (ప్రజాపాలన ప్రతినిధి): జగిత్యాలఎస్ఆర్ఎస్పి గెస్ట్ హౌస్ లో ఏర్పాటు చేసిన షెడ్యూల్డ్ కులాల సమగ్ర అభివృద్ధి కమిటీ మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి మరియు మాల మహానాడు ఆధ్వర్యంలో షెడ్యూల్ కులాల సమగ్ర అభివృద్ధి సదస్సును నిర్వహించారు. జిల్లా ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు దుమాల గంగారాం మాదిగ చిత్తారి ప్రభాకర్ మాట్లాడుతూ హుజురాబాద్ ఎన్నికల్లో భాగంగా కెసిఆర్ ప్రకటించిన దళితబంధు పథకం నోటిఫికేషన్ రాకముందే ప్రతి దళిత కుటుంబానికి 10 లక్షలు రూపాయలు నేరుగా అందజేయాలని ప్రతి దళిత కుటుంబానికి 3 ఎకరాల భూమి పంపిణీ చేయాలని వంద రోజుల్లో తెలంగాణ అన్ని నియోజకవర్గాల్లో దళితబంద్ పథకాన్నీ పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ తన 7 ఏళ్ల పాలనలో దళితులకు ఏమీ చేయలేదని షెడ్యూల్డ్ కులాల సమగ్ర అభివృద్ధే లక్ష్యంగా రాష్ట్రంలో షెడ్యూల్డ్ కులాలు అన్ని ఏకమై అస్తిత్వ ఆత్మగౌరవ హక్కుల సాధనకై రాష్ట్ర వ్యాప్తంగా షెడ్యూల్డ్ కులాల ప్రజలు ఏకమై ఆగస్టు 9న షెడ్యూల్డ్ కులాల సమగ్ర అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లా కలెక్టరేట్ కార్యాలయం వద్ద మహా ధర్నాలు నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో టి.పీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ బండ శంకర్ పడిగెల మల్లయ్య బదినపల్లి శంకర్ మాదిగ బెజ్జంకి సతీష్ మాదిగ నక్క సతీష్ మారాంపెల్లి లక్ష్మణ్ గడ్డం శంకర్ చేటుపెల్లి లక్ష్మణ్ మాదిగ అరికిళ్ల సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యానవనాల స్థల మరమ్మతు పనులు ప్రారంభం



జిన్నారం,జులై 31, ప్రజాపాలన ప్రతినిధి: మండలం కేంద్రంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న హరిత తెలంగాణ లో భాగంగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కలలు కన్న ఆకుపచ్చని తెలంగాణకు ఆద్యమిస్తూ బృహత్ ఉద్యానవనానికి జిల్లా పరిపాలన అధికారి హనుమంతరావు ఆదేశానుసారం సర్వే నంబర్ 1002 లో పది ఎకరాల స్థలం రెవెన్యూ అధికారులు కేటాయించడంతో బృహత్ ఉ ద్యానవనా పనులు చేయడానికి ముందుగా స్థల మరమ్మతు పనుల కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన జిన్నారం గ్రామపంచాయతీ పాలకవర్గం ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ నీలం సంజీవ వార్డు సభ్యులు శ్రీనివాస్ యాదవ్ శ్రీధర్ గౌడ్ పంచాయతీ సెక్రెటరీ స్రవంతి వీఆర్ఏ వెంకటేష్ మరియు నాయకులు మంద రమేష్ బండి మహేందర్ బొంతపల్లి బ్రహ్మేంద్ర తోట నర్సింగ్ రావు పాల్గొన్నారు

## జోరుగా వ్యవసాయ పనులు...



పాలేరు జూలై 31 (ప్రజాపాలన ప్రతినిధి) :ఖమ్మం జిల్లా పాలేరు నియోజకవర్గం వ్యాప్తంగా జోరుగా సాగుతున్న వానాకాలం వ్యవసాయ పనులు. ఖమ్మం జిల్లా నేలకొండపల్లి మండలం లోని రైతులు వివిధ రకాల పైర్లు ముమ్మరంగా. వేయటం మొదలుపెట్టారు మనకు కావలసిన ఆహార ధాన్యాలు వరి,కంది,పెసర, తదితర పైర్లు వేస్తున్నారు.పాలేరు నియోజకవర్గం వ్యాప్తంగా సుమారు. లక్షల ఎకరాల్లో వరి సాగు చేస్తున్నారు.ఈ సంవత్సరం ఋతుపవనాలు అనుకూలంగా రావడంతో రైతులు ఇప్పటికే మంచి ఉ త్సాహపూరిత వరి నాట్లు వేస్తున్నారు. ఈ సంవత్సరం చీడపీడలు ఆశించకుండా మంచి దిగుబడి సాధించాలని పలువురు రైతులు దేవుడిని వేడుకుంటారు రైతులు. గంజికుంట్ల వరలక్ష్మి,

## 50 వేల కోట్ల.. నష్టాల్లో డిస్కంలు..!

(మొదటి పేజీ తరువాయి)

మిగతా రూ. 1,600 కోట్లను పెండింగ్‌లో పెట్టింది. మరోవైపు వివిధ ప్రభుత్వ శాఖలు, ఆఫీసుల నుంచి డిస్కంలకు రావాల్సిన కరెంట్ బిల్లులు సుమారు రూ. 11 వేల కోట్ల దాకా పెండింగ్‌లో ఉన్నాయి. 201920 ఏడాదంతా రాష్ట్రంలో విద్యుత్ అవసరాలకు రూ. 35 వేల కోట్ల పవర్ పర్చేజ్ చేసిన డిస్కంలు బిల్లుల ద్వారా రూ. 37 వేల కోట్లు రాబట్టుకున్నాయి. కానీ జీతాలకు రూ. 3,700 కోట్లు, అప్పుల కిస్తీలు, నిర్వహణ ఖర్చుల పేరిట భారీ నష్టాలు చూపించాయి. డిస్కంలు ఇప్పటి దాకా చేసిన అప్పులను తీర్చేందుకు నానా తిప్పలు పడుతున్నాయి. హైదరాబాద్ కేంద్రంగా ఉన్న ఎస్పీడీసీఎల్ కు రూ. 14,167 కోట్ల అప్పులున్నాయి. వరంగల్‌లో ఉన్న ఎన్పీడీసీఎల్‌కు రూ. 9,701 కోట్ల అప్పులున్నాయి. మొత్తంగా రెండింటికీ కలిపి దాదాపు రూ. 24 వేల కోట్ల అప్పులు ఉన్నాయి. రెండు డిస్కంలు తెచ్చిన అప్పులు, వడ్డీలకు కలిపి నిరుడు రూ. 2,115 కోట్లు చెల్లించాయి. ఇవి 2018-19తో పోలిస్తే రూ. 300 కోట్లు పెరిగాయి. ఏటా పెరుగుతున్న వడ్డీల భారం డిస్కంల నడ్డి విరిస్తోంది. దేశంలోని డిస్కంలను రుణాల నుంచి గట్టెక్కించేందుకు కేంద్రం అమల్లోకి తెచ్చిన ఉదయ్ స్కీం కూడా లాభం లేకుండా పోయింది. ఇందులో భాగంగా డిస్కంల మొత్తం అప్పుల్లో 75 శాతం రాష్ట్ర ప్రభుత్వం టేకోవర్ చేయాలి. ఈ లెక్కన రూ. 8,909 కోట్లు చెల్లించాల్సిన ప్రభుత్వం.. ఇప్పటికీ రూ. 1,207 కోట్లు ఇవ్వకుండా పెండింగ్‌లో పెట్టింది. విద్యుత్ వాడకం రికార్డు స్థాయిలో ఉన్న తెలంగాణలో కోట్ల విలువైన కరెంటు వృథాగా పోతోంది. ఇలా వృథా అయ్యే కరెంట్‌ను డిస్కంలు వ్యవసాయ పంపుసెట్ల మీద తోస్తున్నాయి. నార్తర్న్ డిస్కంలో 2019లో 26.66% ఉన్న సరఫరా నష్టాలు 2020లో 34.49 శాతానికి పెరిగాయి. సదరన్ డిస్కంలో15.41% ట్రాన్స్‌మిషన్ లాస్ నమోదైంది. విద్యుత్ లైన్లు, సబ్‌స్టేషన్ల నిర్వహణ, పరికరాల నాణ్యత లోపంతోనే పంపిణీ నష్టాలు జరుగుతున్నాయి.విద్యుత్ పంపిణీలో మనమే నంబర్ వన్ అంటూ రాష్ట్ర ప్రభుత్వం చెప్పే మాటల డొల్లతనాన్ని కేంద్ర ఇంధన శాఖ బయటపెట్టింది. ఇంధన శాఖ ప్రకటించిన 9వ యానివల్ ఇంటిగ్రేటెట్ రేటింగ్‌లో తెలంగాణకు చెందిన 2 విద్యుత్ పంపిణీ సంస్థలు కనుచూపు మేరలో లేవు. దేశంలోని 41 విద్యుత్ పంపిణీ సంస్థల్లో హైదరాబాద్‌లోని ఎస్పీడీసీఎల్‌కు 23వ స్థానం, వరంగల్‌లోని ఎన్పీడీసీఎల్‌కు 33వ స్థానం దక్కాయి. పంపిణీ నష్టాలు, ఎక్కువ ధర పెట్టి విద్యుత్ కొనుగోలు చేయటం డిస్కంల రేటింగ్‌ను బీ, సీ కి కేంద్రం పరిమితం చేసింది.

## బండి సంజయ్ పాదయాత్ర వాయిదా?

(మొదటి పేజీ తరువాయి)

ఎంపీలు ఖచ్చితంగా హాజరుకావాలని బీజేపీ విప్ జారీ చేసింది. దీంతో జాతీయ పార్టీ ప్రత్యేక అనుమతి ఇస్తేనే షెడ్యూల్ ప్రకారం పాదయాత్రకు వెళ్లే అవకాశం ఉంది. మరోవైపు పార్లమెంట్ సమావేశాల తర్వాత కేంద్రమంత్రి కిషన్ రెడ్డి తెలుగు రాష్ట్రాల్లో పర్యటన చేసేందుకు సిద్ధమవుతున్నారు. సొంత నియోజకవర్గానికి కాకుండా ఇతర పార్లమెంట్ సెగ్మెంట్లకు మొదటగా వెళ్ళాలని కేంద్రమంత్రులకు కాషాయపార్టీ అధిష్టానం ఆదేశించింది. ఈ మేరకు ఢిల్లీ నుంచి నేరుగా తిరుపతి, విజయవాడ, భద్రాచలం పర్యటనకు కేంద్రమంత్రి కిషన్ రెడ్డి వెళ్లనున్నారు. దీంతో రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ పాదయాత్రపై పార్టీ నేతలు మల్లగుల్లాలు పడుతున్నారు.

## పోలీస్ సిబ్బందికి కరోనా టెస్టులు



బాలాపూర్:జులై 31, ప్రజాపాలన ప్రతినిధి: విధి నిర్వహణలో పాల్గొన్న పోలీస్ సిబ్బందికి కరోనా మొబైల్ టెస్టులు నిర్వహించారు. బాలాపూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లోనీ మీర్ పేట పోలీస్ స్టేషన్ లో 30 మంది పోలీస్ సిబ్బందికి మొబైల్ కరోనా టెస్టుల పరీక్షలు చేసిన్నారు, అందరికీ నెగిటివ్స్ నిర్ధారణ అయ్యిందని ఇన్స్పెక్టర్ మహేందర్ రెడ్డి పేర్కొన్నారు. పాల్గొన్న డాక్టర్ శ్రీనివాస్, అజయ్ కుమార్ , సాయి, మీర్ పేట్ ఇన్స్పెక్టర్ సి ఐ మహేందర్రెడ్డి, వారి సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యుత్ మీటర్స్ కార్మికులను రెగ్యులరైజ్ చేయాలి: ముఖ్యమంత్రికి బాబ్జి బహిరంగ లేఖ



అమీర్ పేట్(ప్రజాపాలన ప్రతినిధి) :తెలంగాణ రాష్ట్రంలో పనిచేస్తున్న విద్యుత్ మీటర్ రీడర్స్ కార్మికులను రెగ్యులరైజ్ చేయాలని కోరుతూ తెలంగాణ విద్యుత్ మీటర్ రీడర్స్ యూనియన్ బహిరంగ లేఖ ను విడుదల చేసింది. ఈ సందర్భంగా యూనియన్ అధ్యక్షులు బాబ్జి మీడియా తో మాట్లాడుతూ... రాష్ట్ర వ్యాప్తంగా పన్నెండు వందల మంది విద్యుత్ మీటర్ రీడర్స్ గా విధులు నిర్వహిస్తున్నారని తెలిపారు. కాంట్రాక్టర్లు తమకు ఒక్క బిల్లు కు 1 పైసా నుండి 1.85 పైసా వరకు చెల్లిస్తున్నారని అని అన్నారు. నెలకు ఒక వ్యక్తి పది రోజులలో 3000 బిల్లుల వరకు చేయగలుగుతున్నారు అని అన్నారు. దీని ద్వారా వచ్చే ఆదాయంతో తమ కుటుంబం గడవడం కష్టమవుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. కావున ముఖ్యమంత్రి తమ యందు ప్రత్యేక శ్రద్ధ తీసుకుని మిగతా శాఖలలో కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికులకు రెగ్యులరైజ్ చేసిన విధంగా తమకు కూడా చేసి పని దినములను కూడా పెంచాలని విజ్ఞప్తి చేశారు.

## నిరుద్యోగార్థులకు ఆశాదీపం ఏకెఆర్ స్టడీ సర్కిల్

### ఏకెఆర్ స్టడీ సర్కిల్ డైరెక్టర్ బివి రమణ



వికారాబాద్ బ్యూరో 31 జూలై ప్రజాపాలన : కరోనా మహమ్మారి నిరుద్యోగార్థుల పాలిట గత కాలమంతా శాపంలా పరిణమించిందని ఏకెఆర్ స్టడీ సర్కిల్ డైరెక్టర్ బివి రమణ ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుత తరుణంలో కరోనా మహమ్మారి తగ్గు ముఖం పట్టడంతో నిరుద్యోగార్థులకు ఆశాజనకంగా మారిందన్నారు. శనివారం ఏకెఆర్ స్టడీ సర్కిల్ డైరెక్టర్ ప్రజాపాలన బ్యూరో రిపోర్టర్ తో చరవాణిలో మాట్లాడుతూ..వికారాబాద్, తాండూర్ పట్టణ కేంద్రాలలో ఏకెఆర్ స్టడీ సర్కిల్ కోచింగ్ పునః ప్రారంభించామని పేర్కొన్నారు. వికారాబాద్ పట్టణ కేంద్రంలో 26 జూలై 2021న, తాండూర్ పట్టణ కేంద్రంలో 30 జూలై 2021న ఏకెఆర్ శిక్షణా తరగతులు ప్రారంభమయ్యాయని వివరించారు. ప్రస్తుతం పోలీసు కానిస్టేబుల్ ఎస్ఐ శిక్షణ ఇస్తున్నామని చెప్పారు. అగ్రశ్రేణి, బోధనా అనుభవం గల అధ్యాపక బృందంతో శిక్షణ అంజేస్తున్నామని తెలిపారు. మా సంస్థ 500 పైగా నిరుద్యోగుల పాలిట కల్ప వృక్షంలా నిలిచిందన్నారు. అతి తక్కువ ఫీజుతో నాణ్యమైన విషయ పరిజ్ఞానాన్ని అందించడంలో అన్ని కోచింగ్ సెంటర్ల కంటే ముందు ఉంటుందని కొనియాడారు. పోటీ పరీక్షలలో కాలవ్యవధి, మానసిక పరివర్తన, సమయ స్ఫూర్తితో అన్ని ప్రశ్నలకు సరైన జవాబులు ఇవ్వాల్సి ఉంటుందని గుర్తు చేశారు. పోటీ పరీక్షలలో ఎలా నెగ్గాలో తెలిపే కిటుకులను చెప్పడంలో ఏకెఆర్ స్టడీ సర్కిల్ ను మించిన కోచింగ్ సెంటర్ లేదనడంలో అతిశయోక్తికాదన్నారు. ప్రభుత్వ ఉద్యోగం ఆశించే అసక్తి గల అభ్యర్థులు వెంటనే 8523888880 ఫోన్ నంబర్ కు సంప్రదించాలని కోరారు.

## మూసీ నది మీదుగా బీటీ రోడ్డు నిర్మించాలి




వలిగొండ ప్రజా పాలన ప్రతినిధి మండల పరిధిలోని వర్కట్ పల్లి నుండి పొద్దుటూరు రోడ్డును బిటి రోడ్డు గా మార్చాలి...సిపిఎం వర్కట్ పల్లి నుండి పొద్దుటూరు గ్రామం వరకు బిటి రోడ్డు ను మూసినది మీదుగా నిర్మించాలని సిపిఎం మండల కార్యదర్శి మద్దెల రాజయ్య సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు సిర్పంగి స్వామి డిమాండ్ చేశారు ఈరోజు వర్కట్ పల్లి గ్రామంలో సిపిఎం శాఖ 17వ మహాసభ సిపిఎం నాయకులు మాజీ ఉపసర్పంచ్ ఆకుల మారయ్య అధ్యక్షతన నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా రాజయ్య స్వామిలు మాట్లాడుతూ వర్కట్ పల్లి గ్రామం నుండి మూసీ నది మీదుగా పొద్దుటూరు వరకు బిటి రోడ్డు నిర్మించాలని అదేవిధంగా వర్కట్ పల్లి గ్రామం నుండి నేలపట్ల గ్రామం వరకు పూర్తిగా ధ్వంసమైన బిటి రోడ్డుకు మరమ్మతులు చేపట్టి పునర్ నిర్మాణం చేయాలని డిమాండ్ చేశారు అదేవిధంగా సంగం నుండి రోడ్ నాగారం వరకు గల బిటి రోడ్డు పూర్తిగా గుంతలమయం ప్రయాణికుల్ని తీవ్రమైన ఇబ్బందులకు గురి చేస్తుందని వెంటనే గుంతల మాయమైన రోడ్డుకు మరమ్మతులు చేపట్టాలని వారు డిమాండ్ చేశారు వర్కట్ పల్లి నుండి పర్రె బావిమీదుగా అసంపూర్తిగా ఉన్న బీటీ రోడ్డును నిర్మాణం చేయాలని డిమాండ్ చేశారు గ్రామంలో కాల్వ కింద కి వెళ్లే తూర్పు బాటకు బిటి రోడ్డు నిర్మాణం చేయాలని ధ్వంసమైన కల్వర్టుల ను నిర్మించాలని డిమాండ్ చేశారు ఈ సమావేశంలో సిపిఎం సీనియర్ నాయకులు గూడూరు బుచ్చి రెడ్డి సిపిఎం శాఖ కార్యదర్శి మెట్టు రవీందర్ రెడ్డి సహాయ కార్యదర్శి మాదుగుల వెంకటేశం సిపిఎం నాయకులు చేగూరి నరసింహ, గోగు కిష్టయ్య, మల్లేష్,బద్దం నర్సిరెడ్డి,కళ్లెం విజయలక్ష్మి, మాదుగుల కృష్ణవేణి,మెట్టు లక్ష్మమ్మ లచ్చయ్య రాములు,తదితరులు పాల్గొన్నారు అనంతరం సిపిఎం నూతన శాఖను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు సిపిఎం శాఖ కార్యదర్శి గా మెట్టు రవీందర్ రెడ్డి,సహాయ కార్యదర్శి గా రొండి మల్లేష్ లను ఎన్నుకున్నారు

## దళిత బంధును ప్రతి కుటుంబానికి 10 లక్షలు వెంటనే చెల్లించాలి: ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి



జగిత్యాల, జులై 31 (ప్రజాపాలన ప్రతినిధి): జగిత్యాలలో గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ టి. జీవన్ రెడ్డి తన నివాసంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో 119 నియోజక వర్గాలలో ప్రతి దళిత కుటుంబానికి 10 లక్షల రూపాయలు బ్యాంకులతో ఎలాంటి సంబంధం లేకుండ నేరుగా నగదు రూపంలో వెంటనే చెల్లించాలని టి. జీవన్ రెడ్డి ప్రభుత్వన్నీ డిమాండ్ చేశారు. హుజురాబాద్ ఉప ఎన్నికల ప్రచారంలో గెలవడానికి దళితబంధు పేరుతో సీఎం కేసీఆర్ మోసం చేయడానికె అని ఆవేదన వ్యక్తం చేశారు. ఎస్సి డెవలప్మెంట్ ఫండ్ 35 వేల కోట్లు దళిత సామాజిక వర్గానికి ఖర్చు చేయలేని ప్రభుత్వం 10 లక్షలు రూపాయలు ఎలా ఇస్తారని ప్రశ్నించారు. దళితులకు 3 ఎకరాల భూమి డబుల్ బెడ్రూం ఇండ్లు ఇంటికి ఒక్క ఉద్యోగం నిరుద్యోగ భృతి తదితర సంక్షేమ పథకాల అమలులో కేసీఆర్ ప్రభుత్వం పూర్తిగా విఫలమయారని అన్నారు. తెలంగాణ రాష్ట్ర జనాభా ప్రాతిపదికన ఎస్సిలకు 3 శాతం మంత్రి పదవులు రావాలని తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత దళితున్నీ ముఖ్యమంత్రి చేస్తానని హామీ ఇచ్చి మోసం చేయలేద అని విరుచుకుపడ్డారు. తెలంగాణ రాష్ట్ర ప్రజలు బంగారు తెలంగాణ కాదు సామాజిక తెలంగాణ కావాలని దళిత బడుగు బలహీన వర్గాల ప్రజలు కోరుకుంటున్నారని జీవన్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో డీసీసీ అధ్యక్షుడు వడ్లూరి లక్ష్మణ్ కుమార్ గిరి నాగభూషణం బండ శంకర్ కౌన్సిలర్లు నక్క జీవన్ కల్లేపల్లి దుర్గయ్య గుంటి జగదీశ్వర్ గుండ మధు గాజంగి నందయ్య రాధాకృష్ణ జున్ను రాజేందర్ మున్న గంగాధర్ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్ అండ్ బి అధికారులతో సమీక్ష : ఎమ్మెల్యే డా.సంజయ్



జగిత్యాల,జులై 31 (ప్రజాపాలన ప్రతినిధి): నియోజకవర్గంలో ఇటీవల కురిసిన భారీ వర్షాల కారణంగా పలు గ్రామాల్లో రోడ్లు, వంతెనలు దెబ్బతిన్నాయని పలు గ్రామాలో ప్రత్యక్షంగా చూడటం, స్థానిక నాయకులు సైతం కూడా దృష్టికి తీసుకువచ్చారని రోడ్లు, వంతెనల పనులు త్వరితగతిన చేపట్టాలని కోరారు. నియోజకవర్గ పరిధిలో నూతనంగా నిర్మించబోయే రోడ్లు, వంతెనలకు అంచనాలు రూపొందించి నిధుల మంజూరు నిమిత్తం మంత్రి ప్రశాంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లే నిమిత్తం నియోజకవర్గ సమస్యలపై ఆర్ అండ్ బి అధికారులతో ఎమ్మెల్యే క్వార్టర్ లో సమీక్ష సమావేశం నిర్వహించి ప్రతిపాదనలు ఇవ్వాలని ఆదేశించారు. కార్యక్రమంలో ఈఈ శ్రీనివాస్ , డీఈ లు సత్యనారాయణ, వెంకట రమణ తదితరులు పాల్గొన్నారు.

### దరూర్ క్యాంప్ లో మెడికల్ కాలేజి, ఆసుపత్రి ఏర్పాటుకోసం ఎమ్మెల్యే కు వినతిపత్రం



జగిత్యాల, జులై 31 (ప్రజాపాలన ప్రతినిధి): జిల్లా ఎమ్మెల్యే క్వార్టర్ లోఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ జిల్లా గౌడ సంఘ సభ్యులు కలిసి వినతిపత్రాన్ని అందజేసినారు. జిల్లాకు కేటాయించిన మెడికల్ కాలేజి, హాస్పిటల్ పట్టణ ప్రజలందరికీ సౌకర్యం కోసం పట్టణం దరూర్ క్యాంపులో ఏర్పాటు చేయాలని గౌడ సంఘము తరపున కోరారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘము నాయకులు నాగుల కిషన్ గౌడ్, కొత్త కొండ అంజయ్యగౌడ్, నెరేళ్ల మల్లేశంగౌడ్, మంద మల్లేశంగౌడ్, కొత్త కొండ తిరుపతిగౌడ్, పంజాల తిరుపతిగౌడ్ , బాగు బాబా గౌడ్, పాల్గొన్నారు.

## జై వాసవి.. జై జై వాసవి.. సేవయే నా లక్ష్యం సేవయే నా మార్గం: పల్లపోతు ప్రసాదరావు



మధిర జులై 31, ప్రజాపాలన ప్రతినిధి:నేను నేను ఇచ్చిన మాట మీద నిలబడే వ్యక్తిని పేదలకు ఆర్యవైశ్యులకు సేవ చేయాలనే తపన ఉన్న వాడిని నేను ఎన్నో ఇబ్బందులు పడి ఈ రోజు ఒక రూపాయి సంపాదించుకున్నాను ఆ సంపాయించుకున్న దాంట్లో కొంత పేదలకు కొంత నా పిల్లలకు దాచుకున్నాను. నా పిల్లలకు వారికి కావాల్సినవి సమకూర్చాను నేను మా వార్డులో నిలబడాలని ఎప్పుడూ అనుకోలేదు నేను పనిచేసే పార్టీలో గతంలో రెండు సార్లు నన్ను నిలబడమని చెప్పారు నేను ఒకరికి మాట ఇచ్చాను ఆ మాట ప్రకారం నన్ను నిలబడమన్నా కూడా వారిని గెలిపించడంకోసం నా ప్రయత్నం చేసి వారికి టిక్కెట్టు వచ్చేలా చేసి విజయానికి కృషి చేశాను ఆ విజయంలో నేను ఒక పాత్ర వహించాను నేను మాట ఇచ్చిన వ్యక్తికి ఆ వార్డులో పోటీ చేసేలా ప్రయత్నం చేసి ఆ వ్యక్తికే టికెట్ వచ్చేలా కృషిచేసి నేను ప్రచారం చేసి గెలిపించడం లో నా కృషి ఉన్నది. ఆ వ్యక్తి మా సంఘానికి నేను ఎప్పుడు అడిగినా ఆర్థిక సహకారం అందించేవాడు ఆ విశ్వాసముతో నాకు నిలబడే అవకాశం వచ్చినా అతనికి టిక్కెట్టు వచ్చేలా కృషి చేసి గెలిచే ప్రయత్నం చేశా ఇది ఆ వ్యక్తికి తెలుసు పార్టీలోని అందరికీ తెలుసునాకు పదవుల మీద పిచ్చి లేదు నాకు ఉన్నదల్లా చేతనైన సహాయము పేదలకు ఆర్యవైశ్యులకు చేయాలనే తపన ఉన్న వ్యక్తిని పదవులు మీద నాకు ఆసక్తి లేదుఈ మధ్య ఎమ్మెల్సీ ఎన్నికలు జరిగాయి ఆ ఎన్నికల్లో మా పార్టీ అభ్యర్థి పల్లా రాజేశ్వర్ రెడ్డి రి విజయానికి కృషి చేశాను ఇది మా పార్టీలో అందరికీ తెలుసు మా కృషి తెలుసుకొని మా పార్టీ నాయకులు జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజు అభినందించారు.

## 7వ మేడికొండ కళ్యాణివార్డులో శానిటేషన్



మధిర జులై 31, ప్రజాపాలన ప్రతినిధి:మధిర మున్సిపాలిటీ పరిధిలో మడుపల్లి 7వ వార్డు లో కరోనా కేసులు ఎక్కువ అవుతున్న దృష్ట్యా మున్సిపల్ చైర్ పర్సన్ మొండితోక లత జయాకర్ మున్సిపల్ కమీషనర్ రమాదేవి గార్ల నేతృత్వంలో 7వ వార్డు కౌన్సిలర్ మేడికొండ కళ్యాణి కిరణ్ ఆధ్వర్యంలో కేసులు ఉన్న ప్రతి ఇంటికి పూర్తిగా శానిటేషన్ చేయించమధిర ప్రజా పాలన ప్రతినిధి 30వ తేదీవైద్య ఆరోగ్య శాఖ వారు కరోనా నిర్ధారణ పరీక్షలు నిర్వహించి,పాజిటివ్ వచ్చిన వారికి ఐసొలేషన్ కిట్టు ఇవ్వటం జరిగింది. ఈ సందర్భంగా ప్రతి ఒక్కరూ మాస్క్ ధరిస్తూ, వాక్సిన్ చేయించుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో తెరాస నాయకులు మేడికొండ.కిరణ్, నంద్రు.బాబు, హెచ్ వి లీల, ఏ ఎన్ ఎం సునీలా ఆశా వర్కర్ లు, మెప్మా ఆర్ పి లు మరియు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## పార్కుల ఏర్పాటుకు ప్రభుత్వం ప్రత్యేక దృష్టి

### - వికారాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్




వికారాబాద్ బ్యూరో 31 జూలై ప్రజాపాలన : పార్కుల ఏర్పాటుకు ప్రభుత్వం ప్రత్యేకంగా కృషి చేస్తుందని వికారాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ అన్నారు. శనివారం వికారాబాద్ మున్సిపల్ పరిధిలోని 28వ వార్డు కౌన్సిలర్ మోముల స్వాతి రాజ్ కుమార్ ఆధ్వర్యంలో పిల్లల పార్కు ప్రారంభించడానికి ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్, మున్సిపల్ చైర్ పర్సన్ చిగుళ్ళపల్లి మంజుల రమేష్ లు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ..ప్రభుత్వం పట్టణ ప్రాంతాలలో పార్కుల ఏర్పాటు పై ప్రత్యేకమైన దృష్టి సారించిందన్నారు. పిల్లలు ఆడుకోవడానికి అన్ని హంగులతో పార్కును ఏర్పాటు చేయడం విశేషమని కొనియాడారు. తల్లిదండ్రులు పిల్లలను తప్పని సరిగా ఆటల వైపు ప్రోత్సహించాలని సూచించారు. పిల్లలు ఆరోగ్యంగా ఎదుగుదలకు క్రీడలు ఎంతో తోడ్పడతాయని గుర్తు చేశారు. కాలనీ వాసులకు పార్క్ వ్యాయామ నిలయంగా ఉపయోగపడుతుందన్నారు. కాలనీ వాసులకు పార్క్ అహ్లాదకరమైన వాతావరణాన్ని కల్పిస్తుందన్నారు. అనంతరం మొక్కలు నాటి నీరు పోశారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు, కో ఆప్షన్ మెంబర్లు, ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు కార్యకర్తలు, కాలనీ వాసులు, తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ అధికారంలో రావాడానికి ప్రతి కార్యకర్త పాటుపడాలి: మాజీ ఎమ్మెల్యే ప్రభాకర్




మేడిపల్లి, జులై31 (ప్రజాపాలన ప్రతినిధి) :రానున్న రోజుల్లో తెలంగాణ రాష్ట్రంలో బీజేపీ అధికారంలో రావాడానికి ప్రతి కార్యకర్త పాటుపడాలని ఉప్పల్ మాజీ ఎమ్మెల్యే, రాష్ట్ర బీజేపీ ఉపాధ్యక్షులు ఎన్విఎస్ఎస్ ప్రభాకర్ సూచించారు. ఉప్పల్ డివిజన్ భారతీయ జనతా పార్టీ కార్యవర్గ సమావేశం డివిజన్ అధ్యక్షులు రెడ్డి గారి దేవేందర్ రెడ్డి ఆధ్వర్యంలో ముదిరాజ్ భవన్ లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ ఎమ్మెల్యే, బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎన్విఎస్ఎస్ ప్రభాకర్, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వాసంశెట్టి శ్రీనివాస్, జిల్లా ఇంఛార్జ శివకుమార్ హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు గోరిగే కృష్ణణ, శమీర్ పేట ధర్మారెడ్డి, మహంకాళి లక్ష్మణ్ ముదిరాజ్, రావుల బాలకృష్ణ గౌడ్, డ్టాక్టర్ శిల్పా రెడ్డి, యు బి చారి, కొల్లు బాలరాజు, రెవెళ్లి రాజు, ఏసురి యాదగిరి, జాజుల నాగేష్, మర్నేని ఫణీంద్ర, అమిర్సెట్టి దేవేందర్, ఈగ లక్ష్మీనారాయణ గోరిగే వెంకటేష్,తీగ విట్టల్ రావ్, దువ్వాల రమేష్,మద్దెల పద్మ,నామ అనిత, శ్రీరాం జ్యోతి,వర్కల రాజేందర్ గౌడ్,ఉప్పు శంకర్, నర్సింహారెడ్డి,బస్వరాజు,శ్రీధర్ గుప్తా, నామ శ్రవణ్, నాని నాగరాజు గౌడ్,బూత్కురి రాజేష్ గౌడ్, గోరిగే శ్రీకాంత్,రావుల అఖిలేష్, ఆకుల ఋషికేష్, ఈదులకంటి నవీన్ గౌడ్,ఎర్ర నర్సింగ్, గుండె పుణెన్దర్, మట్ట అభిరామ్ రెడ్డి,ముదిగొండ నవీన్ సంపత్, పరుశురాం,క్యాదరి సాయి,మల్లీశ్వరి, లాఖాన్,బర్ల మహేష్ తదితరులు పాల్గొన్నారు.



ప్రజాపాలన

సంపాదకీయం

ఆదివారం 01, ఆగష్టు 2021

# సంగీతరత్నాలూ మానవతామణులూ

హిగ్గిన్స్ భాగవతార్‌గా ప్రసిద్ధుడయిన అమెరికా సంగీత విద్వాంసుడు జోన్ హిగ్గిన్స్ ఉడుపి పట్టణాన్ని సందర్శించినప్పుడు అక్కడి కృష్ణ దేవళంలోకి ప్రవేశించేందుకు పూజారులు అనుమతినివ్వలేదు. దాంతో ఆయన ఆలయం ఎదుట వీధిలో నిలబడి 'కృష్ణా నీ బెగాని బరో' పాటను పదేపదే ఆలపించాడు, అపూర్వ, అనుపమేయ భక్తిభావం ఆయన గానంలో తొణికిసలాడడం ఉడుపి పూజారులను లజ్జాభరితులను చేసింది. వారు హిగ్గిన్స్‌ను సాదరంగా ఆలయంలోకి ఆహ్వానించారు. ఎంతో కష్టపడి సేకరించుకుని తమ సంగీత నిధులను ఒక ప్రజావేదికపై విశాలలోకానికి అందుబాటులో ఉంచిన వారు మానవజాతి నిజమైన మణిదీపాలు. యుూట్యూబ్ సంగీత నిధులను శోధించి, ఆస్వాదించే అదృష్టం నాకు యాదృచ్ఛికంగా లభించింది. ఒక రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి వారాల తరబడి నేను పడక మీదే ఉండిపోయాను. పుస్తకాలు చదవలేను. అయితే ల్యాప్‌టాప్‌ను తెరిచి, ఈ-మెయిల్స్ పరిశీలించి, అవసరమైతే సమాధానాన్ని క్లుప్తంగా ఒక చేతి వేళ్ళతో టైప్ చేయగల స్థితిలో ఉన్నాను. ఇది, 2012 వసంతకాలం నాటి మాట. అప్పటికి కొద్ది సంవత్సరాలుగా నాకు తరచూ మలయాళ రచయిత, సంగీత విద్వాంసుడు ఎన్. గోపాలకృష్ణన్ నుంచి పోస్టింగ్స్ వస్తుండేవి. ఆయన వారానికి రెండు మూడుసార్లు ఒక శాస్త్రీయసంగీత కృతిని పంపుతుండేవారు గోపాల్ నుంచి ఈ సౌభాగ్యాన్ని పొందిన వందలాది రసికులలో నేనూ ఒకడిని కావడం నా అదృష్టం. ఆయన ఆ కృతి భావాన్ని, విశిష్టతను క్లుప్తంగా అందమైన వాక్యాలలో తెలియజేస్తుండేవారు. ప్రభాత సమయంలో గోపాల్ సిఫారసులు మాకు అందేవి. ఆయన పంపిన స్వరబద్ధ సంగీతకృతులను ఎప్పుడైనా ఏ సమయంలోనైనా వినేందుకు నాకు స్వేచ్ఛ ఉండేది. ప్రమాదానికి లోనుగాక ముందు నా ఉదయాలు ఎడతెగని కార్యకలాపాలతో మధ్యాహ్నంలోకి సాగిపోతుండేవి. ఆ కారణంగా గోపాల్ పంపిన సుస్వరాలను అందిన వెంటనే వినేందుకు అరుదుగా మాత్రమే తీరుబాటు ఉండేది. అయితే నా పరిశోధనావ్యాసంగాల వివరాలను కంప్యూటర్‌లో రాసుకుంటున్న వేళ, గోపాల్ పంపిన శాస్త్రీయ సంగీతకృతులు మంద్రంగా వినబడుతూ అలుపు సొలుపునకు తావులేకుండా ఉపశమనం కలిగించేవి. ప్రతి ఉదయమూ కబ్బన్ పార్క్‌లో వాహ్యాళికి వెళుతుండేవాణ్ణి. ప్రమాదంలో గాయపడ్డాక, మనస్సుకూ దేహానికీ కొత్త శక్తి, ఉత్సాహాన్ని ఇచ్చే ఆ విహారానికి వెళ్ళడం సాధ్యంకాదు గనుక సంగీతంతో సేదదీరడం అలవరచుకున్నాను తొలుత గోపాల్ పంపిన ఈ-మెయిల్ సందేశం చదివి, లింక్ మీద క్లిక్ చేసేవాణ్ణి. ఆ సంగీతకృతులు వింటూ రాగమధురిమలలో ఓలలాడేవాణ్ణి. మనసు రంజితమయ్యేది. ప్రమాద గాయాలు సలుపుతున్న నొప్పిని మరచిపోయేవాణ్ణి. ఇలా ప్రతిరోజూ చేయడం అలవాటైన తరువాత క్రమంగా, అంతకుముందు నేనేం కోల్పోయానో తెలిసివచ్చింది. కంప్యూటర్ స్క్రీన్ ఇతర కృతుల ఆస్వాదనకు నన్ను ఆహ్వానించేది. అలా ఒకదాని తరువాత మరొకటి వింటూ ఉండేవాణ్ణి. సంగీతాస్వాదన నాకు కొత్తేమీకాదు. అయితే ఇది నాకు కొత్త రసానుభవం. అదేవిధంగా గోపాల్ సిఫారసు చేసిన ఒక విశిష్టకృతి నన్ను, నా మొదటి యూట్యూబ్ వీనుల విందుకు తీసుకువెళ్ళింది. ఆ ఉదయం, కర్ణాటక గాత్ర విదుషీమణి ఎంఎల్ వసంతకుమారి గానం చేసిన 'కృష్ణా నీ బెగాని బరో' పాటకు గోపాల్ లింక్ పంపించాడు. అది నాకు ఎంతో ప్రీతికరమైన పాట. వసంతకుమారి గానంలో ఆ పాటను విన్న తరువాత, ప్రముఖ గాయని బాంబే జయశ్రీ గానం చేసిన అదే గీతానికి లింక్ చూసి అది కూడా విన్నాను. వసంతకుమారి, జయశ్రీల గానం వింటుండగా ఆ పాటతో ప్రమేయమున్న ఒక ఆసక్తికర ఉదంతం గురించి నేను చదివింది జ్ఞాపకం వచ్చింది. అమెరికన్ సంగీతకారుడు డాక్టర్ జోన్ బోర్త్విక్ హిగ్గిన్స్ (1939 84)తో ముడివడి ఉన్న ఉదంతమది. మన దేశంలో హిగ్గిన్స్ భాగవతార్‌గా ప్రసిద్ధుడయిన ఆ సంగీత విద్వాంసుడు కర్ణాటక సంగీతరంగంలో భారతీయేతరుండిగా యశోభూషణుడయ్యాడు. ఉడుపి పట్టణాన్ని సందర్శించిన హిగ్గిన్స్‌ను అక్కడి ప్రఖ్యాత కృష్ణదేవళంలోకి ప్రవేశించేందుకు పూజారులు అనుమతించలేదు. శ్వేత జాతీయుడు కావడమే అతని అపరాధం! దాంతో ఆలయం ఎదుట వీధిలో నిలబడి 'కృష్ణా నీ బెగాని బరో' పాటను హిగ్గిన్స్ ఆలాపించాడు, పదే పదే. అపూర్వ, అనుపమేయ భక్తిభావం ఆయన గానంలో తొణికిసలాడడం ఉడుపి పూజారులను విస్మయపరచింది, లజ్జాభరితులను చేసింది. ఆ భక్తుడికి ఆలయ ప్రవేశాన్ని నిరాకరించడం దైవాపచారమేనని గుర్తించి సాదరంగా ఆలయంలోకి ఆహ్వానించారు. హిగ్గిన్స్ వారికి ఉద్దేశపూర్వకంగా, స్ఫూర్తిదాయకంగా ఆ కోవెల చరిత్రలోని ఒక పురాతన ఐతిహ్యాన్ని విన్నవించాడు. 16వ శతాబ్దిలో కన్నడ కవి కనకదాసను, కడమ జాతివాడనే కారణంతో ఆ గుడిలోకి అనుమతించలేదు. పూజారుల అభిజాత్యానికి గురైన కనకదాస ఆలయం వెలుపల కృష్ణగానం చేశాడు. గుడిలోని కృష్ణప్రతిమ ఆ గానానికి ప్రాణం పోసుకుని మందిరం నుంచి వెలుపలికి వచ్చి ఆలయకుడ్యాన్ని ధ్వంసించి తన భక్త శిఖామణి ఎదుట ప్రత్యక్షమయింది. పరాత్పరుడిని దర్శించి కనకదాస కృతార్థుడయ్యాడు. హిగ్గిన్స్ ఉదంతం గుర్తుకువచ్చిన వెంటనే ఆయన పాడిన 'కృష్ణా నీ బెగాని బరో'ను వినేందుకు యూట్యూబ్‌ను అభ్యర్థించాను. హిగ్గిన్స్ గానాన్ని విన్న తరువాత క్రైస్తవకుటుంబంలో జన్మించిన మరో మధుర గాయకుడు కె.జె యేసుదాస్ పాడిన అదే పాటను కూడా వినాలనిపించి యూట్యూబ్‌లోనే విన్నాను. అలా ఆ ఉదయం మధురమైన పాటలతో పరిమళించింది. నా శరీరంలోని నెప్పులను పూర్తిగా మరచిపోయాను. యూట్యూబ్ నా జీవితావరణంలోకి రాకపూర్వమే నేను రసస్వరాధకుడిణ్ణి. అనేక సంవత్సరాలుగా సేకరించుకుని, పదిలపరచుకున్న జాతీయ కార్యక్రమాల కేసెట్లు, సిడిలు ఎన్నో నా దగ్గర ఉన్నాయి. నా సంగీతాస్వాదనకు వాటి మీదే ప్రధానంగా ఆధారపడేవాణ్ణి. వాద్యసంగీతం వినదలుచుకుంటే అలీ అక్బర్ ఖాన్, నిఖిల్ బెనర్జీ, రవిశంకర్, విలాయత్ ఖాన్, ఎన్.రాజం, బిస్మిల్లాఖాన్ తదితరులను వినేవాణ్ణి. గాత్రసంగీతం వైపు మనసు పోయినప్పుడు భీమ్‌సేన్ జోషి, కుమార్ గాంధర్వ, మల్లికార్జున్ మన్సూర్, మాలినీ రాజూర్కర్, కిషోరి అమోంకర్, బస్వరాజ్ రాజ్‌గురు మొదలైన వారి విమలగాంధర్వం వీనుల విందు అయ్యేది. రోడ్డుప్రమాదానికి లోనైన తర్వాత యూట్యూబ్ నాకొక కొత్త ప్రపంచానికి ద్వారాలు తెరిచింది. అక్కడి సంగీత నిధులతో నా వ్యక్తిగత సంగీత ఆసక్తులను మరింత సుసంపన్నం చేసుకున్నాను, ఇంకా చేసుకుంటూనే ఉన్నాను. 2018 జనవరిలో మరో వీనులవిందును యూట్యూబ్ నాకు అందించింది. గొప్ప సరోద్ విద్వాంసుడు బుద్ధదేవ్ దాస్‌గుప్తా కీర్తిశేషుడయిన తరుణంలో అది సంభవించింది. 1980ల్లో కలకత్తాలో విద్యార్థిగా ఉన్నప్పుడు పలుమార్లు బుద్ధదేవ్ సరోద్ ఝరిని ప్రత్యక్షంగా విన్నాను. వృత్తిరీత్యా ఇంజనీర్ అయినందున బుద్ధదేవ్ సంగీతకచేరీలు చాలవరకు ఆ బెంగాలీ మహానగరానికే పరిమితమయ్యాయి. సమకాలికులు అలీ అక్బర్ ఖాన్, అమ్జాద్ అలీఖాన్ వలే విశాలభారతావనిలోనూ, పాశ్చాత్యదేశాలలోనూ కచేరీలు నిర్వహించడానికి ఆయనకు సమయం లేకపోయింది. 2010లో బెంగలూరులో బుద్ధదేవ్ బాబు సంగీతసభ జరిగింది. నా యువ్వనంలో విన్న ఆయన సరోద్ శబ్దలయలు నా మనస్సును ఇంకా మంత్రిస్తుండగా నా కుమారుడిని కూడా వెంటబెట్టుకుని చౌడయ్య మెమోరియల్ హాల్‌లో ఆయన కచేరీకి వెళ్ళాను. ఆ సంగీతసమ్రాట్‌పై వయోభారం స్పష్టంగా కన్పించింది. ఆ వాస్తవాన్ని ఆయనా గుర్తించారు. కనుకనే కాబోలు తన సరోద్ నాదాన్ని ప్రారంభించే ముందు, 'మీకు ఒకప్పుడు తెలిసిన బుద్ధదేవ్ దాస్‌గుప్త ఇప్పుడు మీ ఎదుట లేడు. అయితే బెంగలూరు నుంచి అందిన ఆహ్వానాన్ని తిరస్కరించలేను కదా' అన్నారు. కొవిడ్ మహమ్మారి విజృంభించిన తరువాత నేను యుూట్యూబ్‌తో ఎక్కువ కాలం గడుపుతున్నాను. క్రికెటింగ్, సాహిత్యానికి సంబంధించినవి కూడా నేను వింటున్న, వీక్షిస్తున్న వాటిలో ఉంటున్నాయి. క్రికెట్‌కు సంబంధించి షేన్ వార్న్, మైఖెల్ అథెర్టన్‌ల మధ్య సంభాషణ, సాహిత్యానికి సంబంధించి సిఎల్ఆర్ జేమ్స్, స్టువార్ట్ హాల్ మధ్య సంభాషణ నన్ను విశేషంగా ఆకట్టుకున్నాయి. అయితే సంగీతానికి సంబంధించిన వాటినే ఎక్కువగా వినడం, వీక్షించడం జరుగుతోంది. పాశ్చాత్య శాస్త్రీయసంగీతం సుమధుర సౌరభాలు యూట్యూబ్ ద్వారానే నా హృదయాన్ని ఆవహించాయి. తరాల సంబంధిత అనుబంధాలను కూడా నేను యూట్యూబ్ వల్లే అధిగమించగలిగాను. నా యువ్వనంలో నేను ఆరాధించిన గాయనీ గాయకులతో పాటు ఇప్పటి వెంకటేష్ కుమార్, కలాపిని కొమ్కాలి, అశ్విని భిడె దేశ్‌పాండే, ప్రియ పురుషోత్తమన్ మొదలైన వారి గానమధురిమలను గ్రోలాను. ఇటీవల నా అద్భుత సంగీతానుభవాలలో ఒకటి కిరానా ఘరానా గాయని రోషన్ అరా బేగమ్ గానం. ఉస్తాద్ అబ్దుల్ కరీమ్ ఖాన్ ప్రత్యక్ష శిష్యురాలు అయిన రోషన్ బేగం దేశ విభజన అనంతరం లాహోర్‌లో స్థిరపడింది. 1982లో మరణించే వరకు ఆమె సంగీత యాత్ర సాగింది. 2009లో లాహోర్‌ను సందర్శించినప్పుడు నేను ప్రత్యేకంగా అనార్కలి బజార్‌కు వెళ్ళి రోషన్ బేగం కేసెట్లను కొనుక్కున్నాను. వాటిలో ఒకటి అద్వైత దార్శనికుడు శంకరుడి గీతావళి గానం. రోషన్ బేగం చాలా అందంగా గానం చేశారు. ఎంతోమంది సంగీతాభిమానులు తాము సేకరించి భద్రపరచుకున్న ఎన్నో అరుదైన రికార్డులు, కేసెట్లు, సీడీలను ఇతరులూ వినేందుకు నిస్వార్థంగా యూట్యూబ్ ద్వారా అందుబాటులో ఉంచుతున్నారు. ఇది ఎంతైనా ప్రశంసనీయం. వారిని మనసారా అభినందిస్తున్నాను. పేరు పేరునా అభినందించాలని ఉన్నా సంకుచిత సొంతదారులు, దురాశాపరులైన వారి న్యాయవాదుల నుంచి ఆ సంగీతాభిమానులు వేధింపులు ఎదుర్కోవలసివస్తుందనే భయం నన్ను అందుకు పురిగొల్పడం లేదు. నా వలే, తమ సంగీతాస్వాదనకు యూట్యూబ్‌కు వెళ్ళే వారు నేను ఎవరి గురించి మాట్లాడుతున్నానో గ్రహించగలరు. విద్వేషాలు-%--%విభేదాలు, ఈర్ష్య-%--%స్పర్థ, అభిమాన దురభిమానాలతో నిండిపోయిన ప్రపంచంలో ఎంతో కష్టపడి సేకరించుకుని సంరక్షించుకుంటున్న తమ సంగీతనిధులను ఒక ప్రజా వేదికపై విశాలలోకానికి అందుబాటులో ఉంచిన వారు మానవజాతి నిజమైన మణిదీపాలు.

# మనం ప్రజాస్వామ్యానికి మారేది ఎప్పుడు?

నేటి రాజకీయ నాయకులలకు రాజ్యాంగ నిర్మాతలు , డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ ఆశించిన ప్రజాస్వామ్యం స్ఫూర్తి , లక్ష్యం , ఉదాత్త ఉదార స్వభావం అర్థం కాలేదు. ప్రజలను అపారంగా గౌరవించి వారిపై నమ్మకముంచి వారి నుంచే నాయకులు, పాలకులుగా ఎదగాలని కోరుకున్నారు. కొంత ఎదుగుతున్నప్పటికీ కొంత నిరాశ. ఒక మొత్తంగా చూసినపుడు ప్రజలను పౌరులుగా , ప్రజలే అంతిమ లక్ష్యం గా భావించినట్టు కనపడదు. ప్రజలే లక్ష్యం కావాల్సిన ప్రజాస్వామ్యం వారిని, ఓటర్లుగా ఓట్లు వేసే సాధనాలుగా భావిస్తున్నారు. పాలకులకు క్షమా గుణం నశిస్తున్నది. పగ తీర్చుకునే స్వభావం, ప్రతి పక్షాలను, భిన్నాభిప్రాయాలను అణిచి వేసే స్వభావం పెరుగుతున్నది. ఇవన్నిప్రజాస్వామ్య పూర్వ దశలైన రాజరికాల,రాజ్య విస్తరణ , వంశపారంపర్య పాలన చారిత్రక దశలకు సంబంధించినవి. ప్రజాస్వామ్యం ఈ దశలను దాటిన నూతవ వ్యవస్థ. యూరపు , అమెరికా, ఆస్ట్రేలియాలలో ఈస్ఫూర్తి కొనసాగుతున్నది. ఆసియా దేశాలలో ప్రజాస్వామ్య స్ఫూర్తి అలవడడం లేదు. అధికారమే, స్వార్థమే లక్ష్యంగా రక్తపాత యుద్దాల నాటి పని పద్దతులను, అధికార సాధన సిద్ధాంతాలను అలవరుచుకుంటున్నారు. శాంతి అహింస, కరుణ, ప్రేమలకు నిలమైన బౌద్దం, బౌద్ద విశ్వ విద్యాయాలు పరిఢవిల్లిన గాంధార అఫ్ఘనిస్తాన్ నెత్తురోడుతున్నది. తాలిబన్లు మహిళలను , ప్రత్యర్థులను అమానవీయంగా అణిచివేస్తూ ఆదాయం కోసం మాదక ద్రవ్యాలను దేశ దేశాలకు అమ్మి సొమ్ము చేసుకుంటున్నారు. మతాన్ని పేరిట ప్రేరేపించి అధికారం చలాయిస్తున్నారు. అఫ్ఘనిస్తాన్, పాకిస్తాన్, ఇండియా, మధ్య ఆసియా గల్ఫ్ ముస్లిం దేశాలు, కొత్త మతం పేరిట చైనా దేశాలలో ప్రజలు, ప్రజాస్వామ్యం, ప్రజల హక్కులు, సత్య వివేచన, జ్ఞాన తృష్ణ, స్వేచ్ఛ సమానత్వం , సౌభాత్వం, ఆత్మ గౌరవం , శాంతియుత సహజీవన జీవన సంస్కృతి అణిచివేతకు గురవుతున్నాయి. వీరు వారు అనే తేడా లేకుండా అధికారమే పరమావధిగా అవకాశం ఉన్న అన్ని పాత పద్దతులను అనుసరిస్తున్నారు. ప్రజలుకూడా పాత పద్దతులకు మలుపు తిరిగితే ఈ నాయకులు ఎక్కడిక్కడ, ఎప్పటికప్పుడు తలలు తెగిపడి నామ రూపాలు లేకుండా పోతారు. ప్రభుత్వ రక్షణ వ్యవస్థలు అధికారంలో ఉన్నవారికి కొంత రక్షణ ఇవ్వవచ్చు. కాని ఎల్లకాలం అధికారంలో ఉండరు. అపుడు ప్రజల చేతికి , పగ య, ద్వేషం చేతికి చిక్కక మానరు. బలికాక మానరు. అత్యంత విషాదకరమైన విషయం ఏమంటే ఎన్నికలలో నిరంతరం గెలవడం సాధ్యం కాదని, ఎపుడో ఓడిపోక తప్పదని , తాను కూడ ప్రతిపక్షంగా మారక తప్పదని తెలిసి కూడ నా కొడుకు, నా బిడ్డ, నా కులం , నా వారసులు వెలిగి పోవాలి...వెలిగి పోతారు... అన్నట్టు.. .అధికారం శాశ్వతమన్నట్టు , పగ ద్వేషం, ప్రతీకారం పని విధానాలను అనుసరిస్తుంటారు. అలాంటి చర్యలకు, చీకటి చట్టాలకు తాను కూడ బలి అవుతాననే సోయి ఉండదు. తనను ఎదిరించిన వారిపై పగ ప్రతీకారంతో రగిలి పోతుంటారు. అధికార యంత్రాంగాన్ని , ప్రజా ధనాన్ని ఇష్టం వచ్చినట్టుగా వాడేస్తుంటారు. దేశభక్తి, దైవ భక్తి, జాతీయ భక్తి, పార్టీ భక్తి, నాయకుడి పట్ల భక్తి విశ్వాసాలు, మాతృ భాషా భక్తి , పేరిట, మతాల పేరిట, కులాల పేరిట, ప్రాంతాల పేరిట, వర్గాల పేరిట ద్వేషాన్ని, పగను, వీరభక్తిని పెంచి పోషిస్తుంటారు. నాయకులు వీటికి దొరకకుండా తప్పించుకుంటారు. ఉదాహరణకు వై యస్ రాజశేఖర రెడ్డి చనిపోయినపుడు ఎందరో ఆత్మ త్యాగం చేసుకున్నారు. రాజకీయ నాయకులెవరూ ఆ పని చేయలేదు. తొలి , మలి తెలంగాణ ఉద్యమాలలో రెండు వేల మంది బలయ్యారు. ఒక్క రాకీయ నాయకుడు బలి కాలేదు. జాతీయోద్యమ కాలంలో గాంధీ పిలుపుతో బ్రిటిష్ సైన్యంలో చేరి వేలాదిమంది బలయ్యారు. ఒక్క రాజకీయ నాయకుడు బలి కాలేదు. అధికార కాంక్షతో మతాల పేరిట దేశాన్ని ఇండియా పాకిస్తాన్ అనే రెండు ముక్కలు చేశారు. ఇండియాను దోచిన బ్రిటన్ తో సఖ్యంగా ఉంటూ శతాబ్దాలుగా కలిసి జీవించిన ప్రజలు పాలకుల కోసం విడి పోయి నిత్యం ద్వేషించుకునే విధానాన్ని శాశ్వతం చేశారు. ఇలా నాయకులు తమ అధికారం కోసం పగను ద్వేషాన్ని, కొత్త కొత్త నినాదాలను , సిద్ధాంతాలను , ముందుకు తెస్తుంటారు. తన సహచరులు ఎదిగితే కూడ ఓర్వ లేరు. పోటీ అవుతారని తప్పిస్తుంటారు. పర్యవసానంగా సుస్థిర రాజ్యాలు, ప్రజాస్వామ్య ప్రభుత్వాలు అంతర్గత పోట్లాటలతో కూలి పోయాయి. ప్రజాస్వామ్యం మౌలిక లక్ష్యాలు శాంతియుత పరివర్తన , సామాజిక న్యాయం ద్.వారా సామాజిక మార్పు, అందరికీ అభివృద్ధి ఫలాలు , ఆత్మ గౌరవం , నైపుణ్యాల అభివృద్ధికి అవకాశాలు, అందరూ సమానమే, అనే నూతన సమాజ నిర్మాణం. అందుకోసం ఏర్పరుచుకున్న రాజ్యాంగం ననుసరించి ఎన్నకై తద్వతిరేకంగా ప్రవర్తించడం నేటి విషాదం. దీన్ని చూస్తూ ఊరుకోకూడదు. పరిష్కారాలు కనుక్కోవాలి. విస్తృత ప్రజా రాశులు ప్రజాస్వామ్య ప్రక్రియలో పాల్గొనేట్టు చేయాలి. యూరపు , అమెరికాల ప్రజల ప్రాతినిధ్యం ప్రకారం చూస్తే ఇండియాలో పార్లమెంటు , శాసన సభలలో నాలుగున్నర , ఐదు రెట్లు పెరగాలి. అపుడు మండలాధ్యక్షులు వంటి కొన్ని వ్యవస్థల అవసరం తీరి పోవచ్చు. అలాగే రాజకీయ రంగంలోకి విస్తృతంగా రావడానికి ప్రభుత్వ ఉద్యోగులు పది పదిహేనేళ్ల సర్వీస్ తరువాత లీవు పెట్టి పోటీ చేసే అవకాశం ఉండాలి. ఇపుడీ అవకాశం యూనివర్సిటీల వారికే ఉంది. ఈ అవకాశం ఉన్నపుడుడు బహుజన సమాజంలోని ఉత్సాహ వంతులెందరో కాస్త జీవితం, కుటుంబం ఆర్థికంగా స్థిర పడ్డాక రాజకీయాలలోకి వెల్లువలా ప్రవహిస్తారు. రాజకీయ రంగం సమూలంగా మారుతుంది. విద్యావంతులు, పరిపాలన అనుభవ సంపన్నులతో కిటకిట లాడుతుంది. ఉద్యోగంలో అలవడిన క్రమశిక్షణ, కలిసి పని చేసే పని విధానం, మేనేజ్ మెంటు, స్కిల్స్ తో ప్రజాస్వామ్య పాలనలో చక్కని సంస్కృతి స్థిర పడుతుంది. బీసీ , ఓబీసీ సామాజిక వర్గాలకు, మహిళలకు చట్ట సభలలో రిజర్వేషన్లు ప్రవేశ పెట్టినుపుడు నిజమైన ప్రజా ప్రాతిధ్యం పెరుగుతుంది. నియోజక వర్గాల ప్రాతినధ్యం ప్రజాస్వామ్యంలో మూల పట్టు. అది ఉద్యోగ, న్యాయ వ్యవస్థ, సైనిక , పారిశ్రామిక రంగాలకు విస్తరింప జేయాలి. అపుడు ప్తి నియోజక వర్గం నుండి ఏటా ఇద్దరు ఐ ఏ ఎస్, ఐపి ఎస్ లు ఎన్నకవుతారు. పదేళ్లలో ప్రతి నియోజక వర్గంలో 20 మంది ఐ ఏ ఎస్ స్థాయి అధికారులు ఎదిగి ఎక్కడ పనిచేసినా తమ ప్రాంత అభివృద్ధికై కృషి చేస్తారు. అలాగే ప్రతి నియోజక వర్గం నుండి న్యామూర్తులు, సైనికాధికారులు తమ సేవల్ను తమ ప్రాంతానికి కూడ అందిస్తారు. ప్రతి పార్టీ భారత రాజ్యాంగం పరిధిలో దాని లక్ష్యాలకనువుగా ఉండాలి. మరో మాటలో చెప్పాలంటే ప్రజాస్వామ్యం అంటే పార్టీల ద్వారా పరిపాలన. కనుక ఆయా పార్టీల నిర్మాణం అన్ని పార్టీలకు ఒకే విధంగా ఉండేట్టుగా రాజ్యాంగ సవరణలు చేసుకోవాలి. ప్రజాస్వామ్యం అంటే పార్టీల పరిపాలనే గనుక, రాజ్యాంగ ఆచరణ, అమలే గనుక ఆయా పార్టీల ఎన్నికల ప్రణాళికలకు రాజ్యాంగ ప్రతిపత్తి కలిగించడం అవసరం. తద్వారా ప్రజలు వాటిని పొందే హక్కు రాజ్యాంగ బద్ధమవుతుంది. పార్టీ అధ్యక్ష కార్య దర్శులు మొదలైనవన్నీ అన్ని పార్టీలకు నియమావళి ఒకే విధంగా ఉన్నపుడే పార్టీల నిర్మాణం లో ప్రజాస్వామ్యం కొనసాగుతుంది. పార్టీల నిర్మాణంలో ప్రజాస్వామ్ం లేనపుడు పార్టీల ద్వారా సాగే సాగే పరిపాలనలో ప్రజాస్వామ్యం కొనసాగే అవకాశం లేదు. అందువల్ల ఎన్నికల కమిషన్ అధ్వర్యం లో అన్ని పార్టీలకు ఒకే విధంగా ఎన్నికలు నిర్వహించాలి. అధ్యక్ష వర్గాన్ని ఎన్ను కోవాలి. పార్టీల్లో ప్రజాస్వామ్యం లేకుండా , వారు చేసే పరిపాలనలో ప్రజాస్వామ్యం ఉండే అవకాశం లేదు. పార్టీ నిర్మాణంలో నియంతృత్వం ఉంటే వారి పరిపాలనలోనూ అదే కొనసాగుతుంది. అందువల్ల ప్రజాస్వామ్యానికి ప్రథమ శతృవు, ప్రథమ మితృలు పార్టీ నిర్మాణ స్వరూప స్వభావాలే. పార్టీల్లో ప్రజాస్వామ్యం ఉన్నపుడు కాంగ్రెస్, బిజెపి, బియస్పీ, సిపియం, సిపిఐ, డియంకే, తృణమూల్ కాంగ్రెస్, డియంకె, సమాజ్ వాదీ పార్టీ, మొదలుకొని టిఆర్ ఎస్, శివ సేన దాకా అన్ని పార్టీలలో పార్టీ పట్ల వ్యక్తిగత ఆస్తి హక్కు భావన తొలగి పోతుంది. పార్టీ పట్ల వ్యక్తిగత ఆస్తిహక్కు భావన పోయినపుడే ప్రజాస్వామ్యం నిజమైన అర్థం సాతక్షాత్కరిస్తుంది. అంత దాకా పార్టీలు వాటి నాయకులు వెనకట రాజులు, బందిపోట్లు ప్రజలను సైనికులుగా పటాలాలు పెంచుకున్నటు గా , ప్రజలు వారి కోసం యుద్ధం చేస్తున్నట్టుగా ఉంటుందే తప్ప ప్రజాస్వామ్య వ్యస్థలో బతుకుతున్నట్టుగా ఉండదు. ఈ విషయాలు పార్టీ నాయకులకు నా కన్నా ఎక్కువ తెలుసు. తెలియనిదల్లా ప్రజలకే. తెలుసుకోవలసిన దల్లా ప్రజలే. అపుడే నిజమైన ప్రజాస్వామ్యం చూస్తాము.

**- బి ఎస్ రాములు**

# హిందూ సమాజం కోసం భాజపా నేతల కృషి

బాలాపూర్, జులై 31, ప్రజాపాలన ప్రతినిధి: హిందూ సమాజం కోసం చేస్తున్న భాజపా నేతల కృషితోనే తెలంగాణలో మేధావులు, సామాజిక కార్యకర్తలు ఇతర పార్టీల నాయకులు కమలదళం లో చేరుతున్నారని బిజెపి కార్యవర్గ సభ్యులు అందెల పేర్కొన్నారు. ప్రధాని నరేంద్రమోడీ దేశం కోసం చేస్తున్న అభివృద్ధి చూసి బడంగ్ పేట కార్పొరేషన్ 1వ డివిజన్ సాయి గోకుల్ నివాస్ కు చెందిన పలువురు ప్రముఖులు స్వచ్ఛందంగా కమలదళం లో స్థానిక కార్పొరేటర్ అనిత ప్రభాకర్, బీజేవైఎం అధ్యక్షులు రాళ్ల గూడెం రామకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో బిజెపి పార్టీలో శనివారం నాడు చేరారు, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, మహేశ్వరం నియోజకవర్గం బీజేపీ ఇన్చార్జి అందెల శ్రీరాములు యాదవ్... వారికి భాజపా కండువాలు కప్పి అభినందించారు. పార్టీలో చేరిన సందీప్, హరిచరణ్, రమణ, పలువురాని ఉద్దేశించి అందెల మాట్లాడుతూ..... ప్రధాని నరేంద్రమోడీ, కేంద్ర మంత్రి జీ కిషన్ రెడ్డి, రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్ హిందూ సమాజం కోసం చేస్తున్న కృషితోనే తెలంగాణలో మేధావులు, సామాజిక కార్యకర్తలు, ఇతర పార్టీల నాయకులు కమలదళంలో చేరుతున్నారని శ్రీరాములు యాదవ్ అన్నారు. సీఎం కేసీఆర్ ఉప ఎన్నికల్లో గెలిచేందుకు ఎన్ని అసంబద్ధమైన వాగ్దానాలు, హామీలు ఇచ్చి ప్రజలను మోసం చేయడం పరిపాటిగా మారిందని విమర్శించారు. ఏడేళ్ల పాలనతో



టీఆర్ఎస్ సర్కారు తిరోగమనం దిశ పట్టిందన్నారు. 2023లో బీజేపీ అధికారంలోకి రాగానే ఇచ్చిన ప్రతీ హామీని నిలబెట్టుకుంటామని చెప్పారు. ఈకార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు గుర్రం మల్లారెడ్డి, రాష్ట్ర నాయకులు సామ సంజీవరెడ్డి, నడికుడి యాదగిరి సహా స్థానిక బీజేపీ, బీజేవైఎం నాయకులు పాల్గొన్నారు.

## భీమా నగదు పంపిణీ



మధిర,జులై 31, ప్రజాపాలన ప్రతినిధి: మండల పరిధిలోని సిద్దినేని గూడెం సహకార సంఘంలో సభ్యుడిగా ఉండి ఇటీవల మరణించిన కూచిపూడి గోపి రెడ్డి కుటుంబానికి మంజూరైన 50 వేల రూపాయలను ఈరోజు మృతుని భార్య సులోచన కుమారికి సిద్దినేని గూడెం సహకార సంఘం అధ్యక్షులు కటికల సీతారాం రెడ్డి చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో మధిర డిసి సిబి బ్రాంచ్ మేనేజర్ అత్తులూరి మధులిక సంఘం సీఈవో విప్పా శ్రీనివాసరావు సూపర్వైజర్ శివరామకృష్ణ పాల్గొన్నారు

## నాచుపల్లి గ్రామంలో నూతన రేషన్ కార్డులు పంపిణీ చేసిన సింగిల్విండో చైర్మన్



కొడిమ్యాల జూలై 31: (ప్రజాపాలన ప్రతినిధి): కొడిమ్యాల మండలంలోని శనివారం రోజున నాచుపల్లి గ్రామంలో లబ్ధిదారులకు రేషన్ కార్డులు సింగిల్విండో చైర్మన్ రాజ నరసింగరావు చేతుల మీదుగా పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సర్పంచ్ లత తిరుమలేష్, సెక్రటరీ శేఖర్, వార్డ్ సభ్యులు, టిఆర్ఎస్ మండల అధ్యక్షుడు రొడ్డ శరత్, టిఆర్ఎస్ యూత్ అధ్యక్షుడు గాజుల నరేష్, గ్రామ పంచాయతీ సిబ్బంది, టిఆర్ఎస్ కార్యకర్తలు మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## గ్రామ పంచాయతీలకు జీఎంఆర్ ఫౌండేషన్ చేయూత

పటాన్చెరు,జులై 31, ప్రజాపాలన ప్రతినిధి:మాట ఇస్తే మడమతిప్పని నేతగా పేరొందిన పటాన్చెరు నియోజకవర్గ శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి మరోసారి తన దాతృత్వాన్ని చాటుకున్నారు.



గతంలో ఇచ్చిన హామీ మేరకు జిన్నారం మండల పరిధిలోని ఏడు గ్రామపంచాయతీలకు 11 లక్షల రూపాయల విలువైన ట్రాక్టర్ ట్యాంకర్లను అందజేశారు. శనివారం పటాన్చెరు పట్టణ పరిధిలోని జిఎంఆర్ ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయా గ్రామ పంచాయతీల సర్పంచులకు వీటిని అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జిఎంఆర్ మాట్లాడుతూ సమాజసేవలో జీఎంఆర్ ఫౌండేషన్ ఎల్లప్పుడు ముందు ఉంటుందని తెలిపారు. నియోజకవర్గంలోని 55 గ్రామ పంచాయతీలకు గానూ 45 గ్రామ పంచాయతీలకు జిఎంఆర్ పౌండేషన్ తరఫున ట్రాక్టర్లు, ట్యాంకర్లు అందించడం జరిగిందని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. గ్రామ అవసరాలకు అనుగుణంగా వీటిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ప్రధానంగా హరితహారం కార్యక్రమం లో భాగంగా నాటిన ప్రతి మొక్కను సంరక్షించాలని కోరారు.

## సిసి రోడ్డు పనులకు శంకుస్థాపన చేసిన సర్పంచ్



వలిగొండ జులై 31, ప్రజాపాలన ప్రతినిధి:మండల పరిధిలోని టేకుల సోమారం గ్రామంలో శనివారం ఎమ్మెల్సీ డా పల్లా రాజేశ్వర్ రెడ్డి నిధులు 5 లక్షలతో సీసీ రోడ్డు పనులకు గ్రామ సర్పంచ్ చేగూరి భిక్షపతి కొబ్బరికాయ కొట్టి ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ అజిమాలన్ బాబా, వార్డు సభ్యులు చేగూరి యాదయ్య,పరమేష్-దీప, పవిత్ర,టిపిసిసి కార్యదర్శి కాసుభా శ్రీనివాసరావు, మాజీ ఉపసర్పంచ్ జిల్లాల మల్లారెడ్డి,మాజీ ఎంపీటీసీ రేఖల ప్రభాకర్ గౌడ్,మాజీ సర్పంచ్ నరగాని నరసింహ,కో ఆప్షన్ నెంబర్ నారగోని రాములు,పాండు రవి,చేగూరి మల్లేశం,శంకర్, అజయ్ం, నర్సింహ్మా,రాజు, లింగస్వామికిషోర్,కొండల్,సైదులు తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి సబితా ఇంద్రారెడ్డికి కృతజ్ఞతలు తెలిపిన ఉప్పల్ ఎమ్మెల్యే బేతి సుభాష్ రెడ్డి



మేడిపల్లి, జూలై31 (ప్రజాపాలన ప్రతినిధి) :తెలంగాణ రాష్ట్ర విద్యాశాఖ మంత్రివర్యులు సబితా ఇంద్రా రెడ్డిని ఉప్పల్ ఎమ్మెల్యే బేతి సుభాష్ రెడ్డి మర్యాద పూర్వకంగా కలిసి ఉప్పల్ నియోజకవర్గంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల మంజూరు చేసినందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఉప్పల్ నియోజకవర్గంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల ఏర్పాటు చేయాలనిఎమ్మెల్యే సుభాష్ రెడ్డి మంత్రి సబితా ఇంద్రారెడ్డికి వినతిపత్రం అందజేశారు. జూనియర్ కళాశాల ఏర్పాటుకు మంత్రి సబితా ఇంద్రారెడ్డి సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ నాయకులు జనంపల్లి వెంకటేశ్వర్ రెడ్డి, గరికే సుధాకర్, పళ్ళ కిరణ్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు.

## నాయి బ్రాహ్మణ,రజకులకులవృత్తులవారు ఉచిత విద్యుత్ ను వినియోగించుకోవాలి

### బీసీ వెల్ఫేర్ అధికారిని పుష్పలత



పరిగి 31 జూలై .ప్రజా పాలన ప్రతినిధి : కులవృత్తులవారు ఉచిత విద్యుత్ ను వాడుకొని స్వయం ఉపాధి పొందాలని జిల్లా బీసీ వెల్ఫేర్ అధికారి పుష్పలత పేర్కొన్నారు.శనివారం దోమ గ్రామపంచాయతీలో నాయిబ్రాహ్మణ,రజక కులవృత్తులవారికి ఏర్పాటు చేసిన సమావేశంలో సర్పంచుల సంఘం అధ్యక్షులు కె.రాజిరెడ్డితో కలిసి ఆమె మాట్లాడారు. ఈ సందర్భంగా ప్రభుత్వం రెండు కులాలవారికి ఉచిత విద్యుత్ కనెక్షన్లు తీసుకొని 250 యూనిట్ల వరకు ఎలాంటి చార్జీలు చెల్లించకుండా వ్యాపారం చేసుకోవాలని అందుకు దోమ మండలంలోని రెండు కులాలవారు హెయిర్ సెలూన్,ల్యాండ్రి దుకాణాలు పెట్టుకుంటే ఉచిత విద్యుత్ కు అర్హులు అని,వారు దరఖాస్తు చేసుకునే విదంగా సంఘాల నాయకులు సహకరించాలని కోరారు.రజకులు కొందరు ఇళ్ల దగ్గర ల్యాండ్రి చేసే వారికీ కూడా ఉచిత విద్యుత్ కనెక్షన్ ఇవ్వాలని సర్పంచ్ కె రాజిరెడ్డి కోరగా జిల్లా అధికారి స్పందించారు. దుకాణాలు పెట్టుకోకుండా ఇళ్ల దగ్గర ల్యాండ్రి నిర్వహించుకునే వారి దరఖాస్తులు పరిశీలించి నిబంధనలకు లోబడి వారు కుల వృతులు నిర్వహిస్తే కనెక్షన్ ఇస్తామని చెప్పారు.ఇళ్లలో ల్యాండ్రి చేసుకొంటే విచారించి ప్రయోజనం పొందెల చూస్తామని చెప్పారు.ఈ కార్యక్రమం లో గ్రంథలయ శాఖ డైరెక్టర్ యాదయ్య గౌడ్,వార్డ్ సభ్యులు బెస్త లక్ష్మణ్,వసంతరావు, నాయి బ్రాహ్మణ సంఘం మండల అధ్యక్షులు బస్వారాజ్, కుల వృతుల సభ్యులు పాల్గొన్నారు.

## బోనాల ఏర్పాట్లను పరిశీలించిన ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి



పటాన్చెరు,జులై 31, ప్రజాపాలన ప్రతినిధి:పటాన్చెరు పట్టణంలో జరగనున్న ఆషాడ మాస బోనాల సందర్భంగా ఆలయాల వద్ద చేస్తున్న ఏర్పాట్లను స్థానిక కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్ తో కలిసి పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి శనివారం పరిశీలించారు. కోవిడ్ నిబంధనలకు అనుగుణంగా భక్తుల సౌకర్యార్థం ఏర్పాట్లు చేయాలని ఆయన అధికారులను, ఉత్సవ కమిటీ సభ్యులకు సూచించారు. పారిశుధ్య సమస్యలు తలెత్తకుండా ఎప్పటికప్పుడు సిబ్బంది అందుబాటులో ఉంచాలని జిహెచ్ఎంసి అధికారులకు ఆదేశించారు. అవసరమైన పక్షంలో ఆలయాల వద్ద తాత్కాలిక ప్రాతిపదికన పనులు పూర్తి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి డిప్యూటీ కమిషనర్ బాలయ్య తదితరులు పాల్గొన్నారు.

## పేద విద్యార్థుల పాలిట దైవం కేసీఆర్: ఎమ్మెల్యే భేతి సుభాష్ రెడ్డి



మేడిపల్లి, జులై31 (ప్రజాపాలన ప్రతినిధి) : ఉప్పల్ నియోజకవర్గంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల మంజూరు అయిన సందర్భంగా ఉప్పల్ ఎమ్మెల్యే బేతి సుభాష్ రెడ్డి ఆధ్వర్యంలో హబ్సిగూడలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వద్ద బాణాసంచా పేల్చి , స్వీట్లు పంచి, ముఖ్యమంత్రి కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేసారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సుభాష్ రెడ్డి మాట్లాడుతూ20 ఏండ్ల ఉప్పల్ నియోజకవర్గ విద్యార్థుల కళ సహకారం చేసిన ముఖ్యమంత్రి కేసీఆర్ కు, మంత్రి కేటీఆర్ కు, విద్యా శాఖ మంత్రి సబితా ఇంద్రా రెడ్డి లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. పేద విద్యార్థులకు అందుబాటులో ఉండే డిగ్రీ కళాశాలను నియోజకవర్గ ప్రజలు సద్వినియోగం చేసుకొవాలని సుభాష్ రెడ్డి సూచించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు జెర్రిపోతుల ప్రభుదాస్, పన్నాల దేవేందర్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ గంధం జ్యోత్స్న నాగేశ్వర్ రావు, సీనియర్ నాయకులు జనుంపల్లి వెంకటేశ్వర్ రెడ్డి, గరికె సుధాకర్, గాయం శ్రీధర్ రెడ్డి, కృష్ణ రెడ్డి, సోమి రెడ్డి, లక్ష్మీ నారాయణ, డివిజన్ అధ్యక్షులు పల్లా కిరణ్ కుమార్ రెడ్డి, సాయిజన్ శేఖర్, గంధం నాగేశ్వర్ రావు, మేకల ముత్యం రెడ్డి, వేముల సంతోష్ రెడ్డి, తాండ వాసుదేవ్ గౌడ్, దప్పు గిరి బాబు, సత్యనారాయణ, శ్రీధర్, శంకర్, జెసిబి రాజు, మహిళా నాయకురాలు జీనత్ బేగం, విద్యార్థి విభాగం నాయకులు శ్రవణ్, అద్వైత్, తెరాస శ్రేణులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ లక్ష్మీ నరసింహ స్వామిని దర్శించుకున్న రామచంద్రా రెడ్డి బయోపిక్ ఫిల్మ్ యూనిట్



మేడిపల్లి, జూలై 31 (ప్రజాపాలన ప్రతినిధి ) :యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీ నరసింహ స్వామిని ప్రథమ భూదాత వెదిరె రామచంద్రా రెడ్డి బయోపిక్ ఫిల్మ్ యూనిట్ బృందం శనివారం దర్శించుకొని మొక్కులు తీర్చుకున్నారు.చిత్ర సమర్పకులు రామచంద్రారెడ్డి మనవడు వెదిరే అరవింద్ రెడ్డి,సహ నిర్మాతలు గడ్డం రవి కుమార్, తలుపు నూరు కృష్ణ గౌడ్,మిత్రులు వాసు లక్ష్మణ్ లు శ్రీ లక్ష్మి నరసింహ స్వామిని దర్శించుకున్న వారిలో ఉన్నారు.

## సొంత నిధులతో ట్రాక్టర్ ట్యాంకర్లను పంపిణీ చేసిన ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి



పటాన్చేర్ నియోజకవర్గ పరిధిలో ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి జిన్నారం మండలంలోని మాదారం నల్తూర్, లక్ష్మీపతి గూడెం, జగ్గంపేట, శివనగర్, రాళ్ల కత్వ, మంగంపేట గ్రామాలకు ఎమ్మెల్యే గతంలో తన సొంత నిధులతో ట్రాక్టర్లు ట్రలీలు ఇవ్వగా ఈరోజు ట్యాంకర్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి మాట్లాడుతూ గ్రామాలలో చెట్లకు గాని ఎవరైనా చనిపోతే గాని పెళ్లిళ్లకు గాని చక్కగా వినియోగించుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ ప్రభాకర్, జిల్లా యువత అధ్యక్షులు వెంకటేష్ గౌడ్, మండల టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు నాయికోటి రాజేష్,సర్పంచులు సరిత సురేందర్ గౌడ్, జనార్ధన్, లావణ్య జీవన్ వెంకటయ్య రేఖ కృష్ణ ఎంపీటీసీ సంతోష మహేష్ ఉప సర్పంచులు నాగరాజ్ గణేష్ ముఖ్య నాయకులు ఇంతియాజ్ భవాని రమేష్ కుమ్మరి కృష్ణ అంతయ్య సార్ శీను కృష్ణ పద్మారావు మల్లయ్య నరసింగరావు గణేష్ మల్లేష్ రాజు గౌడ్ అంజి గౌడ్ అది రామకృష్ణ ఖదీర్ తదితరులు పాల్గొన్నారు

## పౌర హక్కుల దినోత్సవం



ఇబ్రహీంపట్నం, జూలై 31( ప్రజా పాలన ప్రతినిధి ): మండలంలోని అమ్మక్కపేట్ గ్రామంలో %ూజ% కమ్యూనిటీ హాల్ నందు పౌర హక్కుల దినోత్సవం నిర్వహించడం జరిగినది.ఇట్టి కార్యక్రమంలో ఎస్సీ ఎస్టీ లపై జరిగే సాంఘిక దురాచారాలు అసమానతలు అంటరానితనం అస్పృశ్యత వంటి అంశాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగినది.ఇట్టి అంశాలపై పలువురు మాట్లాడుతూ తహశీల్దార్ రమేష్, పైఅంశాలపై మాట్లాడుతూ అందరూ సమానమే అని కుల విబేధాలు లేకుండా అందరూ కలిసిమెలిసి ఉండాలని ఇటువంటివి ఏమైనా జరిగితే మా దృష్టికి తీసుకరావాలని తెలిపారు ఎస్సై నినిషా రెడ్డి, మాట్లాడుతూ ఇటువంటివి ఏమైనా జరిగిన మాకు సమాచారం ఇవ్వాలని ఇస్తే తగిన చర్య తీసుకుంటామని తెలిపారు. సర్పంచ్ సుద్దాల దివ్యవాణి, ఆర్ ఐ భూమేశ్, వీఆర్వో విజయ్, అంబేద్కర్ సంఘం సభ్యులు, మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ఆరోగ్యమే మహాభాగ్యంశాకాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం



మధిర ప్రజా పాలన ప్రతినిధి 30వ తేదీపిరమిడ్ స్పిరిచ్యువల్ సొసైటీస్ మూవ్మెంట్, మధిర వారి ఆధ్వర్యంలో ఈరోజు శాకాహార విశిష్టతను మరియు పిరమిడ్ శక్తి యొుక్క అవగాహన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా మధిర పట్టణంలోని ర్యాలీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ మానవాళిని అహింస మరియు శాకాహారం వైపు నడిపిస్తూ అందరినీ ఆరోగ్యవంతులుగా చేయడానికే పిరమిడ్ స్పిరిచ్యువల్ సొసైటీస్ మూవ్మెంట్ పనిచేస్తుందని ఆనంద్ ప్రసాద్ ,కోన గోపాల్ రావు, శైలజ, నోముల శ్రీలక్ష్మి లక్ష్మీనారాయణ ఈ సందర్భంగా తెలియజేశారు.

## సిఎం రిలీఫ్ ఫండ్ నిరుపేదలకు ఓ వరం



జులై 31, ప్రజాపాలన ప్రతినిధి:సిఎం రిలీఫ్ ఫండ్ నిరుపేదలకు ఓ వరం అని టీఆర్ఎస్ జిల్లా యువత అధ్యక్షుడు వెంకటేశం గౌడ్ అన్నారు.ఇటీవల జిన్నారం గ్రామానికి చెందిన రోయపల్లి నీలమ్మ ఇటీవల రోడ్డు ప్రమాదానికి గురైన నేపథ్యంలో చికిత్స అనంతరం సీఎం రిలీఫ్ ఫండ్ కు దరఖాస్తు చేసుకొనగా సీఎం రిలీఫ్ ద్వారా రూ. 27,000/- వేల రూపాయలు మంజూరు కావడంతో నేడు నీల్లమ్మ కుమారుడు పోచయ్యకు 27,000 వేల రూపాయల ఆర్థిక సహాయ చెక్కును ఆయన అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ సంజీవ, వార్డు సభ్యులు శ్రీనివాస్ యాదవ్, కో-ఆప్షన్ సభ్యులు శ్రీనివాస్ గౌడ్ నాయకులు కొరబోయిన నరేష్, బ్రహ్మేందర్ గౌడ్,నర్సింగ్ రావు,మంగలి రమేష్, రోయపల్లి యాదయ్య తదితరులు పాల్గొన్నారు..

## ఉద్యోగాల ఖాళీలను భర్తీ చేయాలి: డివైఎఫ్ఐ మండల కన్వీనర్ శ్రీరాముల వెంకటేష్

మంచిర్యాల బ్యూరో, జూలై31,ప్రజాపాలన :తెలంగాణ రాష్ట్రం లో వివిధ శాఖ లలో ఉన్న ఉద్యోగాల ఖాళీల ను వెంటనే భర్తీ చేయాలనిడివైఎఫ్ఐ మండల కన్వీనర్ శ్రీరాముల వెంకటేష్

డిమాండ్ చేశారు. శనివారం లక్షట్టిపేట పట్టణ కేంద్రంలోని విశ్రాంతి భవనంలో భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో పాల్గొని మాట్లాడారు. 2014 లో ఉన్న 5.61% నిరుద్యోగ రేటు ప్రస్తుతం దేశంలోని మోదీ ప్రభుత్వ పాలనలో 37.7 శాతం గా పెరిగింద ని విమర్శించారు.,అందులో 24 ఏళ్ళలోపు వారే 37 శాతం ఉ ండటం సిగ్గుచేటని, ప్రధాని మోదీ ఎన్నికల హామీలో ప్రకటించిన ఏడాదికి 2 లక్షల ఉద్యోగాల భర్తీ ఏదీ అని ప్రశ్నించారు.రాష్ట్రంలో టిఎస్ పిఎస్ సి కి ఒటిఆర్ ద్వారానే 24,82,888 మంది దరఖాస్తు చేసుకోగా ఉద్యోగాలు పొందింది మాత్రం 31,052 అని అన్నారు. దీని ద్వారా రాష్ట్రంలో నిరుద్యోగులు ఎంత మంది ఉ న్నారో గ్రహించాలి అన్నారు.రాష్ట్రంలో నిరుద్యోగుల రేటు 2014 లో 7.3 శాతంగా ఉ ండగా నేడు 31.3 శాతంగా పెరిగిందని ఇది యువతను మోసం చేస్తూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు దొంగల పాలన సాగిస్తున్నారని అన్నారు. ఇంటికి ఉద్యోగం అన్న కెసిఆర్ నేడు ఉన్న ఉద్యోగులను ఊడబికే పని పట్టుకున్నారని విమర్శించారు. ఉ ద్యోగుల్లో సాక్షర భారత్ కోఆర్డినేటర్ ఉద్యోగాలు 21,200, ఫీల్డ్ అసిస్టెంట్లు 7651, మిషన్ భగీరథ 709, హార్టికల్చర్ 315, విద్యావాలంటీర్ లు 16,400 , స్టాఫ్ నర్సులు 1640,పంచాయతీ కార్యదర్శులు 2000 ఇలా వివిధ శాఖల్లోని మొత్తం 52,515 మంది ఉద్యోగాలు తీసేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడు సంవత్సరాలు గడుస్తున్నా ఇప్పటి వరకూ ఒక్క ఉద్యోగం భర్తీ చేయకపోవడంతో గ్రామాల్లో,



పట్టణాల్లో ఉన్నటువంటి నిరుద్యోగ యువతీ, యువకులు అనేక సమస్యలను ఎదుర్కొంటున్నారు ని అన్నారు. ఇప్పటికీ అయినా కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు మేలుకుని నిరుద్యోగుల సమస్యలు పరిష్కరించి ఉద్యోగ ఉపాధి కల్పన చెయ్యాలనికోరారు. లేని యెడల రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ మండల కో కన్వీనర్ అడ్లూరి హరీష్ కుమార్,ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి దుంపల రంజిత్ కుమార్ నాయకులు ప్రణీత్, బాబి,స్వామి తదితరులు పాల్గొన్నారు.

## వార్డు, స్థాయి నుండి పార్టీ బలోపేతం చేయాలి

**బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు గుల్బాం చక్రవర్తి**



ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి జూలై 31(ప్రజాపాలన) : రానున్న రోజులలో బిజెపి పార్టీని బూత్, గ్రామ స్థాయి నుండి బలోపేతం చేసేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని బిజెపి పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు గుల్బాం చక్రపాణి అన్నారు. శనివారం జిల్లా బిజెపి పార్టీ కార్యాలయంలో ఆసిఫాబాద్ మండల స్థాయి కార్యవర్గ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా చక్రపాణి మాట్లాడుతూ రానున్న రోజులలో పార్టీని బలోపేతం చేసేందుకు వార్డ్, బూత్, గ్రామస్థాయిలో శక్తి కేంద్రాల, నుండి కార్యకర్తలు తయారు చేసుకోవాలని సూచించారు. అదే విధంగా కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల గురించి గ్రామాలలో ప్రజలకు వివరించారు. మండలంలోని గుండి, మోతుగూడా, నుండి అప్ప పెల్లి రోడ్డు బ్రిడ్జి, ఆసిఫాబాద్ నుండి తిర్యాని రోడ్డు పనులపై తీర్మానం చేసి, ప్రజా సమస్యలపై పోరాటాలకు భవిష్యత్తుకార్యాచరణ సిద్ధం చేయాలన్నారు. ఈ సమావేశం లో జిల్లా ఉపాధ్యక్షుడు విశాల్ ఖాంద్రే, చెర్ల మురళి, మహిళా జిల్లా ఉపాధ్యక్షురాలు దిగదే తుల రాధిక, మండల అధ్యక్షులు శ్రవణ్ గౌడ్, పట్టణ అధ్యక్షులు సత్యనారాయణ, మహిళా మోర్చా ఉపాధ్యక్షురాలు స్రవంతి, నాయకులు మల్లయ్య, విజయ్, రాజు, తదితరులు పాల్గొన్నారు.


ప్రజాపాలన

జాతీయ తెలుగు దినపత్రిక తెలుగురాష్ట్రాల్లో విస్తృత పర్చేందుకు మా బిజినెస్ అసోసియేట్స్‌ను మీకు పరిచయం చేస్తున్నాం. దిగువ ఇవ్వబడిన బిజినెస్ అసోసియేట్స్ 'ప్రజాపాలన' జాతీయ తెలుగు దినపత్రికలో వార్తా సంబంధ విషయాల్లో,ప్రకటనలు స్వీకరించేందుకు,ప్రజాపాలన దిన పత్రిక చందా విషయమై ఎప్పుడూ మీకు అందుబాటులో ఉంటారు.

బిజినెస్ అసోసియేట్స్-టెలిఫోన్ నెంబర్లు

| | | |
|---|---|---|
| కడమంచి నారాయణ దాస్ | చేవెళ్ల | 9849526878 |
| డి. వరప్రసాద్ | తెల్లాపూర్ | 9553999990 |
| గణేష్ | బాలాపూర్ | 7993047109 |
| నరోత్తమ్‌రెడ్డి | మేడిపల్లి | 9346970159 |
| వెంకటచారి | మందమర్రి | 9440868581 |
| వెంకటస్వామి | మంచిర్యాల | 9515048103 |
| కళ్యాణ్ సి.ఎం. | కూకట్‌పల్లి | 7842672389 |
| ఎం. గైబులు | వికారాబాద్ | 9704570475 |
| జి.వి. శైలజ | శేర్లింగంపల్లి | 8919627871 |
| సత్య కిషోర్ | సిద్ధిపేట | 6309723472 |
| సిహెచ్.ఆంజనేయులు | పరిగి | 966410714 |
| బోడ మనోహర్ నంద | కరీంనగర్ | 9492417684 |
| బోడ మమత | జగిత్యాల | 9491127684 |
| ఓవి.దుర్గారావు | భద్రాద్రి కొత్తగూడెం | 9581872881 |
| జె.రాంబాబు | అశ్వరరావుపేట | 9505678245 |
| బి.శ్రీకాంత్ | భద్రాచలం | 9398430470 |
| సి.సుధీర్‌కుమార్ | సుజాతనగర్ | 9701992529 |
| రాజేందర్ ప్రసాద్ | ఖమ్మం | 7013953536 |
| పి.ఎన్.శ్రీనివాస్ | మధిర | 9030821362 |
| గంజిగుంట్ల వెంకన్న | పాలేరు | 9848895405 |
| ఆర్.రాజేశ్వర్ రావు | మయూర్ సెంటర్ | 9160400339 |
| మాలేదు నరేందర్ | ఖమ్మం రూరల్ | 8074550397 |
| టిఎస్.చక్రవర్తి | ఖమ్మం టౌన్ | 9948327333 |
| కె.సత్యం | పటాన్‌చెరు | 9866500289 |


## "ఓబీసీ లకు రిజర్వేషన్" కల్పించడం హర్షణీయం

**బీసీ సంఘం జిల్లా అధ్యక్షులు రూప్నర్ రమేష్**



ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి జూలై 30(ప్రజా పాలన) : అఖిలభారత మెడికల్ ప్రవేశాల లో మొదటిసారిగా ఓబిసి విద్యార్థులకు 27శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ ప్రభుత్వ ఉత్తర్వులు జారీ చేయడాన్ని స్వాగతిస్తున్నామని, ప్రధానమంత్రి మోడీకి కృతజ్ఞతలు తెలుపుతున్నామని బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు రూప్నర్ రమేష్, మహిళా అధ్యక్షురాలు దిగదేతుల రాధిక అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు రమేష్, రాధిక లు, మాట్లాడుతూ గతంలో ఢిల్లీ నుండి గల్లీ వరకు, బిసి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో అనేక మార్లు ఆందోళనలు, వినతి పత్రాలను, సమర్పించామని అన్నారు. గత ఐదు రోజులుగా బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో ఢిల్లీ పర్యటన చేపట్టి సంబంధిత కేంద్ర మంత్రులను, ప్రతిపక్ష నేతలను, కలిసి వినతి పత్రాలు సమర్పించారు. స్పందించిన మంత్రులు, కేంద్ర కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లారు. ఓబిసి రిజర్వేషన్ 27 శాతం కల్పించినందుకు మంత్రులు ప్రధాని మోడీ కి కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ యువజన సంఘం జిల్లా అధ్యక్షులు కవ్వాల సత్యనారాయణ, నాయకురాలు వనిత, తదితరులు పాల్గొన్నారు.

## "సేవ్ ఇండియా" నిరసన కార్యక్రమం జయప్రదం చేయండి

**సిఐటియు జిల్లా అధ్యక్షుడు అల్లూరి లోకేష్**

**"పంచాయతీ కార్మికులతో కరపత్రాల విడుదల"**



ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి జూలై 31(ప్రజాపాలన) : ఆగస్టు 9వ తేదీన భారత రక్షణ దినం" సేవ్ ఇండియా" నిరసన కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని, సిఐటియు జిల్లా అధ్యక్షులు అల్లూరి లోకేష్ పిలుపునిచ్చారు. శనివారం జిల్లా కేంద్రంలో సంబంధించిన కరపత్రాలను గ్రామపంచాయతీ కార్మికుల తో కలిసి విడుదల చేశారు. ఈ సందర్భంగా అల్లూరి లోకేష్ మాట్లాడుతూ దేశవ్యాప్తంగా ఎన్నో పోరాటాల ఫలితంగా సాధించుకున్న హక్కులను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిర్వీర్యం చేయడాన్ని సిఐటియు తీవ్రంగా ఖండిస్తుందని అన్నారు. దేశ స్వాతంత్ర ఉద్యమ చరిత్రలో 1942 ఆగస్టు 9న చారిత్రక ప్రాధాన్యత సంతరించుకున్న రోజు అని, బ్రిటిష్ సామ్రాజ్యవాదులకు వ్యతిరేకంగా జరిగిన పోరాటంలో క్విట్ ఇండియా పిలుపునందుకుని వందల వేల మంది జనం, దేశవ్యాప్తంగా పోరాటాలు చేశారని అన్నారు. స్వాతంత్రం కోసం ప్రాణాలను సైతం అర్పించాలని, సమరశీల పోరాటాలు సాగించిన ఫలితంగానే దేశానికి స్వాతంత్రం వచ్చిందన్నారు.రెండోసారీ 2019 సం లో అధికారంలోకి వచ్చిన నరేంద్ర మోడీ ప్రభుత్వానికి పట్టపగ్గాలు లేవు అన్నారు. దేశవ్యాప్తంగా ఆగస్టు 9న "సేవ్ ఇండియా" నిరసనలో కేబీ జిల్లావ్యాప్తంగా గ్రామపంచాయతీ కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని నిరసన కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు శ్రీకాంత్,, సమ్మయ్య, రాజు, శంకర్, బాలేష్, సంధ్య, శ్యామల, తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ దాడులకు పాల్పడే వారిపై కఠిన చర్యలు - మెట్ పల్లి సిఐ శ్రీను





మల్లాపూర్, జులై 31 (ప్రజాపాలన ప్రతినిధి):జగిత్యాల జిల్లా మల్లాపూర్ మండలం వేంపల్లి గ్రామ శివారులో ఉన్న పెద్ద వాగు నుంచి ఈ నెల 26 తేదీ రాత్రి 10 గంటలకు అక్రమ ఇసుక తవ్వకాలు చేస్తున్నారన్న సమాచారం మేరకు అడ్డుకోవడానికి వెళ్లిన మల్లాపూర్ ప్రొబేషనరీ ఎస్సై మరియు సిబ్బందిపై ఇసుక మాఫియా దాడి చేయడంతో ఇద్దరు కానిస్టేబుళ్లకు తీవ్ర గాయాలైన సంఘటన కేసులో దాడికి పాల్పడిన రాయికల్ మండలం కొత్తపేట ఒడ్డెర కాలనీ గ్రామానికి చెందిన 18 మంది నేరస్తులను పట్టుకొని, 10 ఇసుక ట్రాక్టర్ల సీజ్ చేసినట్లు శనివారం మెట్ పల్లి సిఐ శ్రీను ఆధ్వర్యంలో మల్లాపూర్ మండల పోలీస్ స్టేషన్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో తెలుపుతూ ఇంకా కొంత మంది నేరస్తులు పరారీలో ఉ న్నట్లు వారి కూడా అతి తొందర్లోనే పట్టుకొని అరెస్టు చేస్తామని అన్నారు. ఇలాంటి ఘటనలకు పాల్పడే నేరస్తులను కఠినంగా చర్యలు ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో మల్లాపూర్ ఎస్సై రాజ్ నాయక్, ప్రొబేషనరీ ఎస్సై వెంకటేష్ , పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఆపదలో ఉన్న వారిని ఆదుకుందాం - సాఫ్ట్వేర్ ఇంజనీర్ నీలం శ్రీనివాస్




మధిర, జూలై 31, ప్రజాపాలన టౌన్లోని ఆజాద్ రోడ్డు లో ప్రముఖ సామాజిక సేవకులు లంకా కొండయ్య ఆధ్వర్యంలో మదుపల్లి కిచెందిన సాఫ్ట్వేర్ ఇంజనీరు నీలం శ్రీనివాసరావు యొక్క సహోదరి శ్రీమతి కొండపల్లి విజయలక్ష్మి పుట్టినరోజు సందర్భంగా మధిర పట్టణంలో కరోనా కష్ట కాలంలో ఇబ్బ%శీ%దులు పడుతున్న ప్రైవేట్ టీచర్ దంపతులకు (కరోనా వచ్చి క్వారంటైన్ పూర్తి ఐన దంపతులకు)ఒక నెలకు సరిపడా బియ్యం కిరాణా సరుకులు నీలం శ్రీనివాస్ సుస్మిత దంపతులు మరియు మధిర డివిజన్ ప్రైవేట్ టీచర్స్ అధ్యక్షుడు శ్రీ కోట వెంకట్ చేతుల మీదుగా లంక కొండయ్య బృందం వారికి అందచేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆపదలో ఉండి కష్టాలో ఉన్నటువంటి కుటుంబాలను, ఉన్నవారు లేనివారికి తమకు తోచిన విధంగా సహాయం చేయటం మానవతా ధర్మం అని వారు సూచించారు. ఈ కార్యక్రమం లో లంక సేవా ఫౌండేషన్ వాలంటీర్స్ శ్యామ్, కరుణ లియోనా,సాయి, గోపి, అంజి తదితరులు పాల్గొన్నారు.

## దుకాణం దక్కించుకున్న ఫర్జానా బేగమ్ ఘని: ఎంపిపి కామిడి చంద్రకళ



వికారాబాద్ బ్యూరో 31 జూలై ప్రజాపాలన : మండల పరిషత్ కార్యాలయం ముందు భాగంలో ఉన్న దుకాణాన్ని ఎర్రవల్లి గ్రామానికి చెందిన ఫర్జానా బేగమ్ ఘని దక్కించుకున్నారని ఎంపిపి కామిడి చంద్రకళ తెలిపారు. శనివారం వికారాబాద్ మండల పరిషత్ కార్యాలయం ముందు భాగంలో ఉన్న దుకాణానికి ఆన్లైన్ ద్వారా దరఖాస్తు చేసుకున్న వారు ఒకరే కావడంతో ఆ దుకాణం అలాట్ మెంట్ ఆర్డర్ కాపీని ఎంపిడిఓ సుభాషిణి సమక్షంలో అందజేశారు. ఈ సందర్భంగా ఎంపిడిఓ మాట్లాడుతూ ..దుకాణం అలాట్ మెంట్ పొందేందుకు ఆన్లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. నిర్ణీత గడువులోగా వికారాబాద్ మండల పరిధిలో గల ఎర్రవల్లి గ్రామానికి చెందిన ఫర్జానా బేగమ్ ఘని దరఖాస్తు చేసుకున్నారు. 8 వేల 200 రూపాయలు అద్దె చెల్లించేటట్లు 50 వేల రూపాయలు డిడి కట్టారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వికారాబాద్ మండల కో ఆప్షన్ మెంబర్ ఎర్రవల్లి జాఫర్, సూపరింటెండెంట్ చెన్నారెడ్డి, మహమ్మద్ ఘని తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పనులను పర్యవేక్షించిన యంపీడీవో



వలిగొండ ప్రజాపాలన ప్రతినిధి మండల పరిధిలోని నాగారం గ్రామంలో ఉపాధి హామీ పనులు చురుగ్గా సాగుతున్నాయి.పచ్చని చెట్లు పైరుకు వెట్లు కావున గ్రామంలోని మెయిన్ రోడ్డుకు ఇరువైపులా చెట్లను నాటుతున్నారు. స్థానిక యంపీడీవో లెక్కల గీతారెడ్డి ఉపాధి హామీ పనులను పర్యవేక్షించి కూలీలతో మాట్లాడారు.కూలీలు కొన్ని సమస్యలను దృష్టికి తీసుకురాగా వాటిని పరిష్కరించారు.గ్రామ సెక్రటరీ తుమ్మల ఆనంద్, ప్రత్యేక శ్రద్ధ తీసుకొని రోజూ పనులను పరిశీలిస్తున్నారు.ఈ కార్యక్రమంలో బుంగ సునిల్, కారోబార్ పావిరాల శ్రీను, వంగాల దేవి తదితరులు పాల్గొన్నారు.

## బొల్లె పోగు సత్యానందం కుటుంబానికి సంతాపం తెలియచేసిన కాంగ్రెస్ పార్టీ మండల కమిటీ



మధిర జులై 31, ప్రజాపాలన ప్రతినిధి: మధిర మండలం ఆత్కూరు గ్రామంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు బొల్లె పోగు సత్యానందం తండ్రి బొల్లె పోగు వెంకటేశ్వర్లు తల్లి బొల్లె పోగు ద్వారక శుక్రవారం రాత్రి 7 గంటలకు ఖమ్మం ప్రభుత్వాస్పత్రిలో కరోనా వ్యాధి తో చికిత్స పొందుతూ మృతి చెందినారు మృతి చెందిన భార్యాభర్తలకు సైదులుపురం గ్రామ సర్పంచ్ పులిబండ్ల చిట్టిబాబు మాజీ సర్పంచ్ కర్నాటి రామారావు మధిర మండల ఎస్సి సెల్ అధ్యక్షులు దారా బాలరాజు నివాళులు అర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియచేసారు,ఈ కార్యక్రమంలో గ్రామ వార్డు నెంబర్ కంచి పోగు మరియమ్మ గ్రామ కిసాన్ సెల్ అధ్యక్షులు, ఖమ్మంపాటి రవికుమార్, గ్రామ ఎస్సీ సెల్ అధ్యక్షులు ,కంచ పోగు లాజర్ గ్రామ గాంధీ పదం అధ్యక్షులు ఖమ్మం పార్టీ నాగయ్య, కంభంపాటి యోహాను, కంటెపూడి పుల్లయ్య నల్ల ప్రేమ్ కుమార్, తదితరులు నివాళులర్పించిన కార్యక్రమంలో పాల్గొన్నారు,

## అంగన్వాడి కేంద్రం పరిదిలో కరోనా నిర్దారణ పరీక్షలు



మంచిర్యాల బ్యూరో, జూలై 31, ప్రజాపాలన :మంచిర్యాల జిల్లా కేంద్రంలోని ఎసిసి-3 అంగన్ వాడి కేంద్రం పరిధిలో శనివారం వైద్యారోగ్య శాఖ ఆధ్వర్యంలో కరోనా నిర్ధారణ పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా కోవిడ్ మొబైల్ టీం సిబ్బంది 30 మందికి పరీక్షలు చేశారు. ఇందులో అందరికి నెగటివ్ వచ్చిందని వైద్యులు తెలిపారు. అనంతరం కోవిడ్ మొబైల్ టీం వైద్యురాలు డాక్టర్ రజిత మాట్లాడుతూ కరోనా వైరస్ పట్ల ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు. తప్పనిసరిగా మాస్క్ ధరించాలని, భౌతిక దూరం పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఫార్మాసిస్ట్ విజయ్ కుమార్, ఎఎన్ఎంలు స్రవంతి, నాగలక్ష్మి, అంగన్ వాడి టీచర్ ఎన్. పద్మ, తదితరులు పాల్గొన్నారు.

## బౌద్ధం - సోషలిజం

# సోషలిజం అంటే ఏమిటి?



- బి ఎస్ రాములు

సెల్: 8331966987

(ఇరవై ఐదవ భాగం)

పాలకవర్గాల్లో, దోపిడి వర్గాల్లో సామాజిక రంగంలో వారికి గల మిత్రబృందాలు ఏమిటి? వారు కోరుకోక పోయినా సహకరించే సహజ మిత్ర బృందాలు ఏమిటి? వాటి వల్ల వారికి కలుగుతున్న అదనపు ప్రయోజనాలు, నాయకత్వ స్థానాలు ఏమిటి? అనేవి పరిశీలించకుండా వదిలేయడం ద్వారా వారు కార్మికవర్గంగా, కార్మికవర్గ రచయితలు, కళాకారులు, మేధావులు, తత్వవేత్తలు, నాయకులుగా చెలామణి అవుతుంటారు. వాళ్ళ ఎదగడానికి కార్మికవర్గం కన్నా తాము వచ్చిన వర్గం వెలుపల వుంటూ సహకరించడం ద్వారా అదనపు అవకాశాలు, ప్రోత్సాహాలు అందడం ద్వారా ఉత్పత్తితో సంబంధం లేని, ఉత్పత్తిపై ఆధిపత్యాన్ని, ఉత్పత్తిని, సేవలను అనుభవిస్తూ వస్తున్న పెటీబూర్జువాలే కార్మికవర్గ నాయకులుగా, కళాకారులుగా, మేధావులుగా, పౌరహక్కుల ఉద్యమకారులుగా ఎదగడం సాధ్యపడుతున్నది. నిజమైన కార్మికవర్గం నుండి, పరాయీకరించబడుతున్న, దోపిడి చేయబడుతున్న వర్గాల నుండి వచ్చిన వారికి ఇలాంటి అవకాశాలు లేకపోవడం వల్ల వాళ్ళు వెనక్కి నెట్టివేయబడుతుంటారు. ఇది ఎలా జరుగుతుందో ఆ క్రమం ఏమిటో రాజకీయం, తల్లిపాలు, దక్షయజ్ఞం, జీవనయానం, తదితర కథల్లో నిర్దిష్టంగా విశ్లేషించాను.

ఇలా చూసినా విద్యావంతులు, మధ్య తరగతి, మేధావులు, పెటీ బూర్జువాలు కూడా ఒక వర్గం కాదు. ఉత్పత్తియేతర రంగాల నుండి వచ్చిన వేరే వర్గాలు ఇవి. ఇదొక వర్గం. ఉత్పత్తిలో పాల్గంటూ, పరాయీకరించ బడుతూ, దోపిడీ చేయబడుతూ వస్తున్న మధ్య తరగతి పెటీబూర్జువాల నుండి వచ్చే మరొక వర్గం. ఈ రెండూ ఒకటి కాదు. ఉత్పత్తి రంగాల నుండి వచ్చినవారిది కార్మికవర్గ చైతన్యం. ప్రత్యక్ష జ్ఞానం, ప్రత్యక్ష ఆచరణ వీరిది. ఉత్పత్తేతర రంగాలనుండి వచ్చిన వీరిది పరోక్ష జ్ఞానం. ఉత్పత్తితో సంబంధం లేని వర్గాలనుండి వచ్చినవారు ఉత్పత్తి శక్తుల నుండి వచ్చిన వర్గాల వారిపై ఆధిపత్యం చెలాయిస్తే అది కార్మికవర్గంపై ఇతర వర్గాల ఆధిపత్యమే అవుతుంది. కార్మిక వర్గం పేరిట ఇతర వర్గాలు, ఆధిపత్య కులాలు, ఆధిపత్య వర్ణాలు, ఆధిపత్య వర్గాలు అధికారం చెలాయించడంగా కొనసాగుతుంది. ప్రపంచ వ్యాప్తంగా మార్క్సిజం పుట్టుకనుండి స్వయంగా మార్క్స్, ఎంగెల్స్‌ల నుండి కూడా దీన్ని గమనించవచ్చు. ఇలా మేధావులు తాము చెప్పింది మార్క్సిజం. తాము చెప్పిందే విప్లవం, తాము చెప్పే కార్యక్రమాలే సత్యం అని వాదించుకుంటూ, ఆచరించుకుంటూ పోవడంవల్ల వందలాది పార్టీలుగా చీలిపోయారు. ప్రపంచ కార్మికులారా ఏకం కండి అని ఇచ్చిన పిలుపు చివరకు మా వెంట నడవండి అనేదిగా కుదించుకుపోయింది. ఎవరి గ్రూపు వారిది.

ఇలా ఉత్పత్తి శక్తుల నుండి, ఉత్పత్తి సాధనాలతో పనిచేసే శ్రామికుల నుండి వచ్చే శ్రామిక వర్గాలు వేరుగాను, ఉత్పత్తేతర రంగాల నుండి వచ్చే విద్యావంతులు, పెట్టీ బూర్జువాలు వేరు. ఒకరు పాలకవర్గాల నుండి పరాయీకరించే వర్గాలనుండి, ఆధిపత్య వర్గాలనుండి, ఆధిపత్య కులాలనుండి వచ్చేవారైతే, మరొకరు శ్రామిక కులాల నుండి, ఉత్పత్తి శక్తులు, ఉత్పత్తి సాధనాలతో ప్రత్యక్షంగా పనిచేసే నిప్పురవ్వలనుండి, పాలితుల నుండి పరాయీకరించబడుతు వచ్చేవారు మరొకరు. ఇలా మధ్య తరగతి, మేధావులు, విద్యావంతులు పెటీబూర్జువాల మధ్య ఈ రెండు రకాల వర్గ సంఘర్షణ, కుల సంఘర్షణ కూడా నిరంతరం కొనసాగుతూ ఉంటుంది. ఈ రెండు మధ్య తరగతి పెటీబూర్జువా వర్గాల మధ్య మిత్ర వైరుధ్యం ఉంటుందని, మిత్ర వైరుధ్యంగా పరిష్కరించుకోవాలని అంటుంటారు. కానీ వాస్తవంలో, ఆచరణలో పాలిత మధ్య తరగతి విద్యావంతులు, మేధావులు, ధనిక రైతాంగం నుండి వచ్చినవారు, పెట్టుబడివర్గాల నుండి వచ్చినవారు మిగతా కార్మిక వర్గాల నుండి వచ్చేవారిని నిరంతరం అణచివేసే ఆధిపత్యవాదులుగా కొనసాగుతున్న క్రమం చూడవచ్చు. ఇలా ఉత్పత్తియేతర, ఆధిపత్య రంగాల నుండి వచ్చే విద్యావంతులు ఆధిపత్యంలో కొనసాగుతుంటారు. ఆధిపత్యం లేని యెడల వారు వెళ్లిపోతుంటారు. ఇలా వారి ప్రయోజనాలకు పరిమితమై కొనసాగుతుంటారు.

వారిని ఆయా ఉద్యమాల్లో, పార్టీలలో భరించడం చాలా కష్టం. ఒకే కుటుంబంలో జీవిస్తూ, భరించే గృహ హింస లాగా భార్యను భర్త నిరంతరం హింసించినట్టుగా ఈ సంబంధాలు కొనసాగుతూ ఉంటాయి. అగ్ర కులాల నుండి వచ్చిన విద్యావంతుల పెటీబూర్జువాల, ఆధిపత్యం పితృస్వామిక ఆధిపత్యం లాగా సహజమని సంస్కృతి, సంస్కారాల్లో ఆమోదించబడుతూ ఉంటుంది. కులాల అంతరం, కులాధిక్యత గల వారి నుండి వచ్చిన వారికి మరింత సులభంగా ఆధిపత్యంలోకి రావడం సహజంగా జరిగిపోతున్నది. ఈ పాలమిక్స్‌ను దశాబ్దాలుగా చర్చించకుండా విద్యావంతులు, మధ్య తరగతి పెటీబూర్జువాలంతా ఒక్కటే వర్గం అన్నట్టుగా మాట్లాడుతుంటారు. అది చాలా తప్పు. సంపన్న వర్గాలనుండి ఎదిగివచ్చిన వారికి జ్ఞానం ఎక్కువ ఉండవచ్చు. చుట్టూత తమ సామాజిక వర్గాల, కులాల మద్దతు కూడా ఉండడం వల్ల అనేక రంగాల్లో వారే నాయకులుగా ఎదిగే అవకాశం ఉండవచ్చు. ఇదంతా కార్మిక వర్గాన్ని, వారి నాయకత్వాన్ని శ్రామిక కులాల నాయకత్వాన్ని వెనక్కి నెట్టడానికే పనికివస్తున్నది. వందేళ్ళుగా భారతదేశంలో ప్రతి దశలో దీన్ని గమనించవచ్చు. సాధారణంగా ఇలాంటివారు తాము పుట్టి పెరిగిన కులాలను, వర్గాలను, బంధుమిత్రులను వారి హోదాలను, సమాజంలో వారికి గల స్థానాలను వీరికి, వారికి గల సంబంధాల ద్వారా ప్రయోజనాలు పొందు తుంటారు. ఇది వారికి ప్రత్యేక అవకాశాలు కల్పిస్తుంది. దీన్నుంచి ఆర్గానిక్ ఇంటిలెక్చువల్స్ అనే వాదం పుట్టుకొచ్చింది. గర్భస్థ మేధావులు అని అంటారు. సబాల్టర్న్ థీరీస్, సబాల్టర్న్ స్టడీస్, కంచె ఐలయ్య, కె.ఎస్. చలం, నాతోపాటు కత్తి పద్మారావు వంటివారు గర్భస్థ మేధావుల ప్రాధాన్యతని ముందుకు తెచ్చారు. దీన్నే భూమి పుత్రులు, సన్ ఆఫ్ ది సాయిల్ అని కూడా వ్యవహరిస్తున్నాము. అమెరికాలో గత కొన్ని దశాబ్దాలుగా 75 శాతం పారిశ్రామిక వేత్తలు, సంపన్నులు తొలితరం గర్భస్థ మేధావుల నుండి ఎదిగినవారే. తొలితరం గర్భస్థ మేధావుల పాత్ర, వారి నైపుణ్యాలు ఎంత గొప్పవో ఈ ఉదాహరణతో గమనించవచ్చు. భారతదేశంలో కూడా తొలితరం గర్భస్థ మేధావులకు ఈ అవకాశాలు ఇచ్చినప్పుడు ఇలాగే 75 శాతం తొలితరం గర్భస్థ మేధావుల నుండి, విద్యావంతులనుండి, కార్మికుల నుండి బీసీ, ఎస్సీ, ఎస్టీ, కులాల నుండి ఎదుగుతారు.

(తరువాయి భాగం వచ్చే సంచికలో)

## సామాజిక తెలంగాణ చైతన్య సదస్సు కరపత్రం అందజేత



పరిగి 31 జూలై ప్రజా పాలన ప్రతినిధి : వికారాబాద్ జిల్లా పరిగిలోఆదివారం జరగబోయే సామాజిక తెలంగాణ చైతన్య సదస్సు కరపత్రం మహబూబ్ నగర్ జిల్లా మహమ్మదబాద్ మండల కేంద్రంలో విడుదల చెయడం జరిగింది. ఈకార్యక్రమంలో జిల్లా వికలాంగుల సంఘం అధ్యక్షుడు దానకరి రవి, స్థానిక అంబేద్కర్ సంఘం అధ్యక్షుడు రుద్రారం మహేందర్, గండీడ్ మండల అంబేద్కర్ సంఘం అధ్యక్షుడు పగిడ్యాల్ బోరు కృష్ణయ్య, అమిలి కుంట్ల వెంకటయ్య, అప్పగాళ్ల శివ రాములు,రమేష్ పీ సి మైబప్ప, హన్మంత్, భీమన్న,అఖిల్, దస్తయ్య, శేఖర్, చెన్నయ్య, కూర్మయ్య,తదితరులు పాల్గొన్నారు.

## సామాజిక తెలంగాణ చైతన్య ఉద్యమ సదస్సు కార్యక్రమం విజయవంతం చేయాలి



పరిగి 31 జూలై ప్రజాపాలన ప్రతినిధి : వికారాబాద్ జిల్లా పరిగి పట్టణ కేంద్రం లోని అంబేద్కర్ భవన్ లో ఆదివారం జరగబోయే సామాజిక తెలంగాణ చైతన్య ఉద్యమ సదస్సు కార్యక్రమానికి బహుజనులందరూ అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కవి ,రచయిత మాసని వెంకటయ్య పిలుపునిచ్చారు. ఈసందర్భంగా బొంరాస్ పేట్ మండలం లోని నాందాపూర్ గ్రామంలో కరపత్రాలను విడుదల చేశారు. ఈసందర్భంగా మాసని వెంకటయ్య మాట్లాడుతూ,, ఈకార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ప్రొ"గాలి వినోద్ కుమార్ (లాడిపార్ట్ మెంట్ ఓ.యు.), కోళ్ళ జనార్ధన్ (తెలంగాణ జే.ఏ.సి.రాష్ట్ర అధ్యక్షులు), శ్రీ ప్రభంజన్ యాదవ్(సామాజిక తెలంగాణ జే.ఏ.సి.రాష్ట్ర అధ్యక్షులు), డా" కంటె సాయన్న (సామాజిక ఉద్యమ నేత) ,శ్రీ చుక్క రాంనర్సన్న(కవి, గాయకులు) హాజరవుతున్నారని, కులమతాలకతీతంగా, రాజకీయాల కతీతంగా, బహుజనులందరూ పాల్గొనాలని, అన్నారు. ఈకార్యక్రమంలో బి.జే.పి.పార్టీ ఐటి సెల్ కోడంగల్ కన్వీనర్ ముకుందా, టి.ఆర్. ఎస్.పార్టీ గ్రామ అధ్యక్షుడు మల్లేష్ గౌడ్, కోట్ల అంజిలప్ప, మంగలి వెంకటయ్య, తూల వెంకటయ్య, పని మల్లయ్య, అబ్దుల్లా, తదితరులు పాల్గొన్నారు.

## దిర్సంపల్లి గ్రామంలో పి ఏం ఐ అద్వర్యంలో టీమ్ అవగాహన సదస్సు



దిర్సంపల్లి, జులై 31, ప్రజాపాలన ప్రతినిధి:వికారాబాద్ జిల్లా దోమ మండల పరిధిలోని దిర్సంపల్లి గ్రామంలో ప్రాజెక్ట్ మేనేజ్మెంట్ ఆద్వర్యం లో గ్రామాభివృద్ధి కి తోడ్పడే పలు అంశాలను గురించి ఏ విధంగా రూపొందించుకోవలో గ్రామా పంచాయతీ కమిటీ కి అవగాహన కల్పిస్త్రచారు. వారు గ్రామం మొత్తాన్ని సందర్శించి గ్రామం లో గల పలు సమస్యల్ని రాసుకున్నారు. అనంతరం ఉన్నత పాఠశాల లో సమావేశం నిర్వహించి గ్రామాభివృద్ధి కి చక్కటి ప్రణాళిక అంశాలను చర్చించుకున్నారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆరోగ్యవంతమైన ప్రజలు ఉండాలని ,శక్తి సామర్థ్యాలను వెలికి తీసే విద్య విధానం ఉండాలని, శ్రీ పురుషుల లో సామన హక్కులు ఉండే వంటి 12 అంశాలను రాసుకున్నారు. గ్రామాభివృద్ధి లో ప్రజలే సూత్ర దారులు అని అన్నారు,ప్రతి గ్రామ సభలో ఈ 12 అంశాలగురించి చర్చ చేయాలని అన్నారు రాబోయే రోజుల్లో వీటిపై శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ఎన్ఐఆర్ డి డైరెక్టర్ డబ్ల్యూ ఆర్ రెడ్డి, పిఎంఐసిసి ఎక్స్ ప్రెసిడెంట్ మాధవ్ రెడ్డి, పిఎంఐసిసి నాగ సౌజన్య , పిఎంఐసిసి వలంటీర్ రాజేశ్వరి, మరియు వలంటీర్లు, సర్పంచ్ ఉపసర్పంచ్ వార్డు సభ్యులు, ప్రజలు మహిళ సంఘాలు పాల్గొన్నారు.

## ఫలించిన విద్యార్థుల చిరకాల స్వప్నం.. పరిగిలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటు: ఎమ్మెల్యే మహేష్ రెడ్డి




పరిగి 31 జూలై ప్రజాపాలన ప్రతినిధి : వికారాబాద్ జిల్లా పరిగి మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ కౌన్సిలర్ సభ్యుల ఆధ్వర్యంలో చైర్మన్ అధ్యక్షతన స్థానిక శాసనసభ్యులు కొప్పుల మహేష్ రెడ్డి ,మున్సిపల్ చైర్మన్ ముకుంద అశోక్ కుమార్ కి శాలువా కప్పి సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా చైర్మన్ ముకుందా అశోక్ కుమార్ మాట్లాడుతూ ఫలించిన విద్యార్థుల చిరకాల స్వప్నం మన ఎమ్మెల్యే మహేష్ రెడ్డి కృషితో పరిగిలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పడుతుందన్నారు. ఈ సందర్భంగా మున్సిపల్ కౌన్సిల్ సభ్యులు వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వైస్ చైర్పర్సన్ కౌన్సిలర్స్ కో - ఆప్షన్ సభ్యులు మున్సిపల్ సిబ్బంది పాల్గొనడం జరిగింది.

## విద్యార్థులకు పాఠ్య పుస్తకాల పంపిణి



పరిగి 31 జూలై పాలన ప్రతినిధి : జిల్లా పరిషత్ బాలికల పాఠశాల విద్యార్థుల సంఖ్య తక్కువగా ఉన్నందున అధ్యాపకులు విద్యార్థులపై నేరుగా దృష్టి సారించాలని దోమ మండల సర్పంచుల సంఘం అధ్యక్షులు రాజిరెడ్డి అన్నారు. శనివారం పాఠశాలలో విద్యార్థినిలకు పాఠ్యపుస్తకాలను చైర్మన్ ఎండీ మహమ్మద్ గౌస్ ప్రధానోపాధ్యాయులు నర్సింలు లతో కలిసి పంపిణి చేసారు. ఈ సందర్భంగా పాఠశాలలో విద్యార్థుల సంఖ్య 50. లోపు ఉన్నందున ఉపాధ్యాయులు ఆన్లైన్ తరగతులతో పాటు నేరుగా ఫోన్ ద్వారా సంప్రదించి బోధన విషయంలో శ్రద్ధ తీసుకోవాలని అన్నారు. అదేవిధంగా ఎంపిటిసి బంగ్లా అనిత యాదయ్య గౌడ్ మాట్లాడుతూ పాఠశాలలో పలు సమస్యలు ఉన్నందున, పాఠశాల గదుల తలుపులు కిటికీల తలపులు ఉడి పోవడంతో వాటిని బాగు చేయిస్తామని అలాగే పెయింటింగ్ కూడా వేస్తామని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ శాఖ డైరెక్టర్ యాదయ్య గౌడ్ వార్డ్ సభ్యులు వసంత్ రావు లక్ష్మణ్ ఉపాధ్యాయులు విమల, విద్యా, రేణుక విద్యార్థులు పాల్గొన్నారు.

## వైఎస్ఆర్ తెలంగాణ పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యురాలుగా కల్పన గాయత్రీ



మేడిపల్లి, జులై31 (ప్రజాపాలన ప్రతినిధి) : వైఎస్ఆర్ తెలంగాణ పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యురాలుగా ఉప్పల్ హైకోర్టు కాలనీకి చెందిన కల్పన గాయత్రీ నియమితులయ్యారు. ఈ మేరకు వైస్సార్ తెలంగాణ పార్టీ అధినేత్రి వైస్ షర్మిల విడుదల చేసిన రాష్ట్ర కమిటీలో కల్పన గాయత్రీకి ప్రాధాన్యత లభించింది. ఈ సందర్భంగా కల్పన గాయత్రి మాట్లాడుతూ వైయస్సార్ తెలంగాణ పార్టీ అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. వచ్చే ఎన్నికల్లో ఉప్పల్ నియోజకవర్గం నుండి వైయస్సార్ తెలంగాణ పార్టీ అభ్యర్థి గెలుపునకు కార్యకర్తలతో కలిసి ప్రజల్లో చైతన్యం తీసుకొస్తామని తెలిపారు. తనపై నమ్మకం ఉంచి రాష్ట్ర కమిటీలో స్థానం కల్పించిన వైస్సార్ పార్టీ అధినేత్రి షర్మిలకు, రాష్ట్ర నాయకులు పిట్టా రాం రెడ్డి, కొండ రాఘవరెడ్డి.ఇందిరా శోభన్.రాజగోపాల్.ఏపురి సోమన్న లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## సీజనల్ వ్యాధులపై అవగాహన




వలిగొండ ప్రజాపాలన ప్రతినిధి అవగాహణతోనే రోగ నివారణ, వ్యక్తిగత మరియు పరిసరాల పరిశుభ్రత తోనే కాలానుగుణంగా సీజనల్ వచ్చే వ్యాధులను నివారించి,ఆరోగ్యంగా జీవించ వచ్చని వేములకొండ ప్రాథమిక ఆరోగ్యకేంద్రం ఆరోగ్యపర్యవేక్షకుడు నాశబోయిన నరసింహ అన్నారు.శనివారం మండల పరిధిలోని కేర్చిపల్లిలో సర్పంచ్ మద్దెల మంజుల నాగరాజు అధ్యక్షతన జరిగిన గ్రామ సభలో సీజనల్ వ్యాధులు మరియు కరోనా వ్యాపించకుండా తీసుకోవలసిన ముందు జాగ్రత్తలపై అవగాహన కలిగించారు.ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ వర్షాకాలంలో నీరు నిల్వలేకుండా గుంతలను పూడ్చడం,మురికి కాలువలను శుభ్రంగా ఉంచుకోవడం,ఇంటి పరిసరాలలోని నీటితొట్లలో, సంపులలో,ట్యాంకులలో నిలువ చేసిన నీటి వనరులను వారానికో రోజు తప్పకుండా ఖాళీ చేసి పొడి దినం డ్రైడే పాటించాలని చుట్టూ పరిసరాల పరిశుభ్రంగా ఉంచుకో వాలన్నారు.పరిశుభ్రతతోనే కరోనాతో పాటు మలేరియా, డెంగ్యూ,టైఫాయిడ్,కామెర్లు, నీళ్ళవిరేచనాలు మొదలైన వ్యాధులు రాకుండా నివారించ వచ్చన్నారు.బయటకు వెళ్ళినపుడు మాస్కు ధరించి భౌతిక దూరం పాటించాలని,చేతులను తరచుగా సబ్బునీటితో శుభ్రం చేసుకోవాలన్నా రు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మద్దెల మంజుల నాగరాజు,ఉప సర్పంచ్ ఏమ్మె వెంకటేశం,కార్యదర్శి స్వప్న, వార్డుమెంబర్లు,హెల్త్ అసిస్టెంట్ ఏ.సాలమ్మ,ఆషా కార్యకర్తలు ఎస్.కే.రేష్మా,ఎం.జ్యోతి, పాల్గొన్నారు.



# ఆకాశంలో చందమామని దగ్గరగా చూసినట్లే!



రెండు దశాబ్దాల కెరీర్ కి చేరువవుతున్నా చందమామ కాజల్ లో లావణ్యం పెరుగుతోందే కానీ తరగడం లేదు. కుర్ర కారులో కాజల్ అగర్వాల్ క్రేజ్ అంతా ఇంతా కాదు. టాలీవుడ్ లో ఇప్పటికీ తన ఫాలోయింగ్ తరగలేదు. అయితే కాజల్ తనదైన అందం ప్రతిభతో కెరీర్ ఆరంభంలోనే తనకంటూ ఓ ఐడెంటిటీని క్రియేట్ చేసుకుంది. అటుపై వచ్చిన సక్సెస్ లు...సోషల్ మీడియా ఫాలోయింగ్ ఆమె క్రేజ్ ని మరింత పెంచాయి. ట్రెడిషనల్ గా కనిపిస్తూనే.. హాట్ కంటెంట్ ఎలివేషన్ యాంగిల్ కూడా తన ఎదుగుదలలో కీలక పాత్ర పోషించింది. అల్ట్రా మోడ్రన్ లుక్ లో అందాల ఎలివేషన్స్ లోనూ తాను తక్కువేం కాదని చాలాసార్లు ప్రూవైంది. ఫుల్ సైడ్ బికినీ.. టూపీస్ ల్లో చాలాసార్లు రచ్చ చేసింది. ఇటీవల పెళ్లి తర్వాతా నిరంతరం కొత్త ఫోటోషూట్లతో వేడెక్కించడం కాజల్ ప్రత్యేకత. తాజాగా చందమామ మరోసారి కూల్ అండ్ చిల్ లుక్ లో ఆకట్టుకుంది. పింక్...బ్లూ...డార్క్ బ్లూ కలర్ డిజైనర్ దుస్తుల్లో కాజల్ మెరిసిపోతోంది. డిఫరెంట్ కోణాల్లో కాజల్ ఫోజులిస్తూ చూపరులను ఆకట్టుకుంటోంది. అందులో క్లోజ్ అప్ లో ఉన్న ఓ డార్క్ స్టిల్ లో కిల్లింక్ లుక్ ఆకర్షణీయంగా ఉంది. ప్రస్తుతం ఈ ఫోటోలు సోషల్ మీడియాలో జోరుగా వైరల్ అవుతున్నాయి. చందమామ అభిమానులు ఆసక్తికర కామెంట్లు పెడుతూ అభిమానం చాటుకుంటున్నారు. ఇక కాజల్ కెరీర్ విషయానికి వస్తే.. ప్రస్తుతం మెగాస్టార్ సరసన ఆచార్యలో నటిస్తోంది. బాస్ తో కలిసి నటించడం ఇది రెండవ సారి. తొలిసారి ఖైదీ నంబర్ 150లో నటించి పెద్ద సక్సెస్ అందుకుంది. ఆ తర్వాత చందమామ కెరీర్ మళ్లీ టాలీవుడ్ లో స్పీడ్ అందుకుంది. ప్రస్తుతం కాజల్ చేతిలో దాదాపు అరడజను సినిమాలు చేస్తోంది. అందులో కొన్ని కరోనా రాకతో రిలీజ్ వాయిదా పడ్డాయి. మరికొన్ని షూటింగ్ దశలో ఉన్నాయి. ఇంకొన్ని ప్రీ ప్రోడక్షన్ దశలోనూ ఉన్నాయి.

హిందీలో బిజీ అవుతోంది:

ఇటీవల భారతీయుడు 2 వివాదం వల్ల నిలిచిపోవడంతో కాజల్ చూపు హిందీ వైపు ప్రసరించింది. ఇటీవల కోల్ కతాలోని ఉమా మూవీ సెట్స్ లో కుల్హాద్ చాయ్ ని ఆస్వాధిస్తూ కాజల్ కనిపించింది. స్లైస్ ఆఫ్ లైఫ్ పేరుతో రూపొందుతున్న ఈ మూవీకి తథాగత సింఘ దర్శకత్వం వహిస్తున్నారు. ఉమా అనే మహిళ చుట్టూ తిరిగే కథాంశంతో ఈ మూవీ రూపొందుతోంది. కోల్ కతాలో షూటింగ్ స్టార్ట్ అయ్యింది. కాజల్ అగర్వాల్ ఆన్ లొకేషన్ నుంచి ఇన్ స్టా లో స్వయంగా ఈ ఫోటోని షేర్ చేశారు. కుల్ హాడ్ లో అలా టీ సిప్ చేస్తున్న కొన్ని ఫోటోలను పంచుకోగా వైరల్ అయ్యాయి. మిరాజ్ గ్రూప్ నుండి అవిషేక్ ఘోష్ - మంతరాజ్ పాలివాల్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. కాజల్ అగర్వాల్ ఈ క్రేజీ హిందీ చిత్రం కోసం రూ .2 కోట్ల పారితోషికం అందుకుంటోంది. తన కెరీర్లో అత్యధిక వేతన చెక్ ఇది. ఈ మూవీతో పాటు ప్రస్తుతం హే సినమికా చిత్రీకరణ సాగుతోంది. లైకా ప్రొడక్షన్స్ తో దర్శకుడు శంకర్ వివాదం కారణంగా భారతీయుడు 2 షూటింగ్ నిలిపివేసిన సంగతి తెలిసిందే. శంకర్ తదుపరి ఆర్.సి 15 చిత్రీకరణకు రెడీ అవుతున్నారు. ఈ చిత్రంలో బాలీవుడ్ నాయిక తో పాటు.. కాజల్ కి చెర్రీ కానీ శంకర్ కానీ ఏదైనా రోల్ లో ఆఫరిస్తారేమో చూడాలి.

# ఛాయ్ వాలెతో జత కలిసిన నయనతార

ఛాయ్ వ్యాపారమే కదా అని చిన్నగా తీసుకోలేదు. నయనతార తనకు ఆసక్తి ఉన్న రంగం అంటూ.. మంచి భవిష్యత్తు ఉన్న రంగంగా భావించి ఛాయ్ వాలె సంస్థలో పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వచ్చారు. ఇప్పటికే పెద్ద ఎత్తున పెట్టుబడులను ఆకర్షిస్తున్న ఛాయ్ వాలె సంస్థ కు నయనతార మరియు విఘ్నేష్ శివన్ లు కూడా తోడు అవ్వడంతో భారీగా పబ్లిసిటీ కూడా దక్కింది. దేశ వ్యాప్తంగా మెట్రో నగరాలు మరియు షాంపిగ్ మాల్స్ లో మెట్రో స్టేషన్స్ లో ఛాయ్ వాలె ను ఏర్పాటు చేసేందుకు గాను ఏర్పాట్లు చేస్తున్నట్లుగా పేర్కొన్నారు. ఛాయ్ వాలె లో అమెరికన్ ఎన్నారై లు కూడా పెట్టుబడులు పెట్టడంతో పాటు సంస్థను విస్తరించేందుకు తమ వంతు సహకారంను అందిస్తున్నారు. ఇలాంటి సమయంలో నయనతార మరియు విఘ్నేష్ శివన్ లు పెట్టుబడి పెట్టారని.. వస్తున్న పెట్టుబడులతో ఫిజికల్ స్టోర్స్ విస్తరణకు సిద్దం అవుతున్నట్లుగా ఛాయ్ వాలె ఫౌండర్ విధుర్ మహేశ్వరి అన్నారు. ఛాయ్ వాలె చిన్న సంస్థ అయినా కూడా నయనతార పెట్టుబడితో ఒక్కసారిగా బ్రాండ్ వాల్యూ పెరిగినట్లయ్యింది. ఇక నయనతార సినిమాల విషయానికి వస్తే ఇటీవలే ఆమె నటించిన ఒక సినిమాను ఓటీటీ ద్వారా విడుదల చేసేందుకు సిద్దం చేశారు. ఆ సినిమా లో నయన్ గుడ్డి అమ్మాయి పాత్రలో కనిపించబోతుంది. ఇంకా ఈమె చేతిలో పలు సినిమాలు ఉన్నాయి. వెబ్ సిరీస్ ల కోసం కూడా ఈమెను సంప్రదిస్తున్నట్లుగా వార్తలు వస్తున్నాయి. బాలీవుడ్లో కూడా ఈమె నటించేందుకు సిద్దం అవుతుంది అంటూ వార్తలు వస్తున్నాయి. ఇక ఈమె ప్రియుడు విఘ్నేష్ శివన్ తో ఈ కరోనా తర్వాత



పెళ్లి పీటలు ఎక్కేందుకు సిద్దం అవుతున్నట్లుగా వార్తలు వస్తున్నాయి.

# సంక్రాంతి బరిలో 'ఎఫ్ 3'.. కన్ఫార్మ్ చేసిన వెంకీ..!





విక్టరీ వెంకటేష్ - వరుణ్ తేజ్ హీరోలుగా తెరకెక్కుతున్న ఫ్యామిలీ అండ్ కామెడీ ఎంటర్టైనర్ "ఎఫ్ 3". బ్లాక్ బస్టర్ డైరెక్టర్ అనిల్ రావిపూడి ఈ చిత్రానికి దర్శకత్వం వహిస్తున్నారు. రెండేళ్ల క్రితం సంక్రాంతి కి వచ్చి సూపర్ హిట్ అయిన 'ఎఫ్-2: ఫన్ అండ్ ఫ్రస్ట్రేషన్' ఫ్రాంచైజీలో ఈ సినిమా రూపొందుతోంది. ఇప్పటికే మెజారిటీ భాగం పూర్తి చేసుకున్న ఈ సినిమా విడుదలపై వెంకటేష్ క్లారిటీ ఇచ్చేశారు. నిజానికి 'ఎఫ్ 3' చిత్రాన్ని ఆగస్ట్ చివరి వారంలో విడుదల చేయనున్నట్లు మేకర్స్ అప్పట్లో ప్రకటించారు. అయితే కరోనా సెకండ్ వేవ్ ప్రారంభం వల్ల షూటింగ్ జరిపే పరిస్థితి లేకపోవడంతో వాయిదా వేసుకోవాల్సి వచ్చింది. ఇప్పుడు అందరూ రిలీజ్ డేట్స్ ని రీ షెడ్యూల్ చేసుకుంటున్న నేపథ్యంలో 'ఎఫ్ 3' చిత్రాన్ని 2022 సంక్రాంతి కానుకగా ప్రేక్షకుల ముందుకు తీసుకురావాలని భావిస్తున్నారు. నిన్న శుక్రవారం 'నారప్ప' సక్సెస్ మీట్ లో మాట్లాడిన వెంకటేష్.. 'ఎఫ్ 3' చిత్రాన్ని సంక్రాంతి బరిలో నిలువుతున్నట్లు ప్రకటించారు. బ్రహ్మాండమైన సంక్రాంతి పండుగ సీజన్ లో వచ్చి మీ అందర్నీ నవ్విస్తానని వెంకీ పేర్కొన్నారు. దీంతో ఈసారి ఫెస్టివల్ సీజన్ లో పోటీ మరింత ఎక్కువైనట్లు అయింది. ఎందుకంటే ఇప్పటికే మహేష్ బాబు 'సర్కారు వారి పాట'.. పవన్ కళ్యాణ్ - రానా 'అయ్యప్పనుమ్ కొశీయుమ్' తెలుగు రీమేక్.. ప్రభాస్ 'రాధే శ్యామ్' చిత్రాలను అదే టైంలో రిలీజ్ కానున్నాయి. ఇప్పుడు 'ఎఫ్ 3' కూడా జాబితాలో చేరింది. దీనిని బట్టి చూస్తే వచ్చే సంక్రాంతి చాలా రసవత్తరంగా ఉండబోతోందని అర్థం అవుతోంది. కాగా 'ఎఫ్ 2' చిత్రంలోని పాత్రలను కొనసాగిస్తూ మరింత ఫన్ తో "ఎఫ్ 3" చిత్రాన్ని తెరకెక్కిస్తున్నారు. ఇందులో వెంకటేష్ - వరుణ్ తేజ్ సరసన మిల్కీ బ్యూటీ తమన్నా భాటియా - మెహ్రీన్ కౌర్ హీరోయిన్లుగా నటిస్తున్నారు. బాలీవుడ్ నటుడు బొమన్ ఇరానీ - సునీల్ ఈ చిత్రంలో కీలక పాత్రలు పోషిస్తున్నారు. రాక్ స్టార్ దేవిశ్రీ ప్రసాద్ ఈ చిత్రానికి సంగీతం సమకూరుస్తున్నారు. సాయి శ్రీరామ్ సినిమాటోగ్రఫీ అందిస్తుండగా.. తమ్మిరాజు ఎడిటింగ్ వర్క్ చేస్తున్నారు. ఏఎస్ ప్రకాష్ ఆర్ట్ డైరెక్టర్ గా వ్యవహరిస్తున్నారు. శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ బ్యానర్ పై దిల్ రాజు - శిరీష్ కలిసి ఈ %ఖు%చిత్రాన్ని నిర్మిస్తున్నారు. 'ఎఫ్ 3' షూటింగ్ ప్రస్తుతం హైదరాబాద్ లో శరవేగంగా జరుగుతోంది.

# ప్రకాష్ రాజ్ కు ప్రత్యామ్నాయం అయ్యేనా?



టాలీవుడ్ లో దాదాపుగా రెండు దశాబ్దాల కాలంగా ప్రకాష్ రాజ్ విలన్ గా మరియు క్యారెక్టర్ ఆర్టిస్టుగా కొనసాగుతున్న విషయం తెల్సిందే. సుదీర్ఘ కాలంగా ప్రకాష్ రాజ్ ను చూస్తున్న ప్రేక్షకులు కాస్త కొత్తదనంను కోరుకుంటున్నట్లుగా అనిపిస్తుంది. పైగా ఫిల్మ్ మేకర్స్ కూడా ప్రకాష్ రాజ్ ను ఇంతకు ముందు మాదిరిగా మోస్ట్ వాంటెడ్ అన్నట్లుగా భావించడం లేదు. గతంలో మాదిరిగా ప్రతి సినిమాకు ప్రకాష్ రాజ్ అన్నట్లుగా పరిస్థితి లేదు. ఇప్పుడు ప్రకాష్ రాజ్ తక్కువ సినిమాలు చేస్తున్నాడు. ఒకప్పుడు కొన్ని పాత్రలను ప్రకాష్ రాజ్ మాత్రమే చేయగలడు.. ఆయనతో చేయిస్తేనే ఆ పాత్రలు బాగుంటాయనే అభిప్రాయం ఉండేది. కాని ఇప్పుడు సీనియర్ యాక్టర్స్ చాలా మంది అయ్యారు. జగపతి బాబు మొదలుకుని తమిళ దర్శకుడు కమ్ నటుడు సముద్ర ఖని వరకు ఎంతో మంది క్యారెక్టర్ ఆర్టిస్టులుగా విలన్స్ గా నటిస్తున్నారు. దాంతో ప్రకాష్ రాజ్ కాస్త పరిమిత పాత్రలతో కనిపిస్తున్నాడు. ముఖ్యంగా ప్రస్తుతం టాలీవుడ్ లో క్యారెక్టర్ ఆర్టిస్టులుగా విలన్ పాత్రల్లో మోస్ట్ వాంటెడ్ అన్న వారిలో సముద్రఖని ముందు ఉన్నారు. జగపతిబాబు కూడా వరుస సినిమాల్లో చేస్తూ ఉన్నా సముద్రఖని విషయంలో దర్శకులు ఎక్కువ ఆసక్తి చూపుతున్నారు. ఆయన అల వైకుంఠపురంలో సినిమాలో కనబర్చిన వేరియేషన్స్ మరియు ఇతర సినిమాల్లో ఆయన ప్రదర్శిస్తున్న నటన ప్రతిభ సినిమాపై అంచనాలు పెంచే విధంగా ఉంటుంది. సినిమా స్థాయిని ఒక హీరో తో పాటు క్యారెక్టర్ ఆర్టిస్ట కూడా పెంచగలడు. ఆ విషయాన్ని సముద్రఖని నిరూపించారు. తెలుగు లో వరుసగా సినిమాలు చేస్తున్న సముద్రఖని మోస్ట్ వాంటెడ్ క్యారెక్టర్ ఆర్టిస్టుగా మారిపోయాడు. ఆయన్ను ఫిల్మ్ మేకర్స్ వెంట పడి మరీ తమ సినిమాల్లో నటింపజేస్తున్నారు. ప్రస్తుతం సూపర్ స్టార్ మహేష్ బాబు నటిస్తున్న సర్కారు వారి పాట చిత్రంలో నటిస్తున్నాడు. ఇప్పటికే జక్కన్న రాజమౌళి దర్శకత్వం లో ఆర్ ఆర్ ఆర్ సినిమా లో నటించాడు. సినీ ఇండస్ట్రీ వర్గాల ద్వారా అందుతున్న సమాచారం ప్రకారం ఈయన చేతిలో దాదాపుగా చిన్నా పెద్ద సినిమాలు కలిపి అరడజను వరకు ఉన్నాయి. అన్ని సినిమాలు కూడా బాక్సాఫీస్ వద్ద భారీ విజయాలను సొంతం చేసుకోవడం ఖాయం అన్నట్లుగా మంచి నమ్మకంతో ఉన్నాయి. ఆర్ ఆర్ ఆర్ మరియు సర్కారు వారి పాట సినిమాల్లో ఈయన పాత్ర కనుక సూపర్ హిట్ అయ్యి మరింత గుర్తింపు వస్తే ఇక ప్రకాష్ రాజ్ కు పూర్తి ప్రత్యామ్నాయం ఈయన అంటూ ఇండస్ట్రీ వర్గాల్లో మరియు మీడియా వర్గాల్లో టాక్ వినిపిస్తుంది. ప్రకాష్ రాజ్ కూడా ప్రస్తుతం పలు సినిమాల్లో నటిస్తు ఉన్నా ఆయన ఇండస్ట్రీలో అడుగు పెట్టి సుదీర్ఘ కాలం అయిన కారణంగా ఆయన్ను కాస్త పక్కకు పెట్టి కొత్త వారితో వర్క్ చేయాలని స్టార్ ఫిల్మ్ మేకర్స్ భావించడం తప్పేం కాదంటూ కొందరు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. సముద్ర ఖని రాబోయే రెండు సంవత్సరాల్లో టాలీవుడ్ లో మోస్ట్ వాంటెడ్ క్యారెక్టర్ ఆర్టిస్ట్ కమ్ విలన్ గా నిలవడం ఖాయం అంటూ కామెంట్స్ వినిపిస్తున్నాయి. సముద్ర ఖని సినిమా లు వచ్చే ఏడాది నుండి వరుస పెట్టి ప్రేక్షకుల ముందుకు రాబోతున్నాయి. కనుక ఇకపై టాలీవుడ్ లో అంతా కూడా సముద్ర ఖని పేరు వినిపించే అవకాశం ఉందని అంటున్నారు. దర్శకుడిగా సుదీర్ఘ కాలంగా ఇండస్ట్రీలో ఉన్న సముద్ర ఖని కి రాని గుర్తింపు ఇప్పుడు నటుడిగా వస్తోంది. కనుక ముందు ముందు సముద్ర ఖని భారీ విజయాలను దక్కించుకుంటాడేమో చూడాలి.



Printed, Published & Owned by : Sajja Dhananjaya Sarath, Printed at : Apsara Printing Works, 3-2-814, Near Manjeera Lodge, Chappal Bazar, Hyderabad - 27, Published at : 6-2-29/3/13, 3rd Floor (Part 'A'), Doulat Plaza, Lakdikapul, Khairatabad Main Road, Hyderabad - 4. Editor : Sajja Dhananjaya Sarath, RNI: TELTEL / 2017 / 73383, email:editor.prajapalana@gmail.com,prajapalana2017@gmail.com Phone:040-23233989